జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



సంపుటి 16 సంచిక 04 | విశాఖపట్నం | ఆదివారం 27 ఆగష్టు 2023 | 8 పేజీలు | వెల : 5.00


## ఓట్ల తొలగింపు రాజకీయం..

# తారాస్థాయికి

## సీఈసీకి ఫిర్యాదు చేయనున్న టీడీపీ, వైసీపీ



అమరావతి, ఆగస్టు 26: ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు హస్తిన వేదికకు చేరబోతున్నాయి. వ్యూహాలకు పదును పెట్టిన అధికార, ప్రతిపక్ష పార్టీలు.. మాటల తూటాలు పేలుస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ బోగస్ ఓట్ల బాగోతం రాష్ట్ర ప్రజలను కలవరపెడుతోంది.. స్వయంగా కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని ప్రక్షాళన చేస్తున్నా ప్రధాన రాజకీయ పార్టీల మధ్య నకిలీ ఓట్లయుద్ధం తారాస్థాయికి చేరింది.. ఈనెల 28వ తేదీన ఢిల్లీలో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నాయి.. వచ్చే ఏడాది ఏప్రిల్, మే నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీలు అప్రమత్త మయ్యాయి. బోగస్.. నకిలీ ఓట్లు జాబితాలో సాక్షాత్కరిస్తున్నాయి.. అయితే బోగస్ ఓట్లపై ముందుగా అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే దృష్టిపెట్టింది.. గత కొద్ది నెలల క్రితం గడప- గడపకు మన ప్రభుత్వం సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్వయంగా ఎమ్మెల్యేల ను అప్రమత్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 12 లక్షలకు పైగా బోగస్ ఓట్లు గుర్తించినట్లు తనకు నివేదిక అందిందని అధికార పార్టీ ఓట్లు చేజారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు. తరువాత ఇదే అంశంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పార్టీ నేతల సమావేశంలో బోగస్ ఓట్లను గుర్తించి ఎన్నికల సంఘా నికి ఫిర్యాదు చేయాలని పార్టీ శ్రేణులకు సూచనలిచ్చారు. దీంతో ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు ఉపక్రమించింది. ఆ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి తగిన ఆదేశాలు జారీ చేసింది. బూత్ లెవల్ అధికారుల ద్వారా ప్రక్రియ నిర్వహిస్తోంది. ఈ ఏడాది అక్టోబర్ 17వ తేదీన సమీకృత ముసాయిదా జాబితాను ప్రకటించటంతో పాటు వాటిపై నవంబ ర్ 30వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ అనంతరం వచ్చే ఏడాది జనవరి 5న తుది జాబితాను విడుదల చేసేందుకు షెడ్యూల్ ప్రకటించింది. అయితే గత కొద్దిరోజులుగా వలంటీర్లకు రెండేసి చొప్పున ఓట్లు ఉన్నాయని, అధికార పార్టీ తెలుగుదేశం సానుభూతివరుల ఓట్లు తొలగిస్తోందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో టీడీపీ ఇన్‌చార్జిలు టీడీపీ ఓట్లు గల్లంతయ్యాయని ఆందోళనకు దిగుతున్నారు. అనంతపురం జిల్లాలో అవకతవకలకు కారణమైన ఇరువురు అధికారులపై ఈసీ సస్పెన్షన్‌కు సిఫార్సు చేయటంతో రాష్ట్రం మొత్తంగా ఒక్కో నియోజకవర్గంలో 15 వేల వరకు బోగస్ ఓట్లు చేరాయని వాటిని తొలగించలేదని టీడీపీ అధికారులకు ఫిర్యాదులు చేస్తోంది.

**ఇటు, వైసీపీ నేతలు.. అటు, చంద్రబాబు**

బోగస్ ఓట్లపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయటంతో పాటు రానున్న ఎన్నికల్లో రాజకీయ సమీకరణలు.. ఎన్డీయేలో భాగస్వామ్యం తదితర అంశాలపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలను కలిసేందుకు ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు ఈనెల 28వ తేదీన ఢిల్లీ పర్యటనకు సిద్ధమైన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో తెలుగుదేశం హయాంలోనే బోగస్ ఓట్ల బాగోతానికి తెరలేచిందని అధికార వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీలు, రాజ్యసభ సభ్యులు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయటంతో పాటు అదే రోజు ప్రధాని మోడీ, అమిత్‌షాలను కలిసి వివరించాలని నిర్ణయించారు. దీంతో బోగస్ ఓట్ల బాగోతం ఢిల్లీకి చేరనుంది. చంద్రబాబుకు ముందు అటు ఇటు ఈసీని క లవటంతో పాటు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సేవా మిత్ర యాప్ ద్వారా ఓటర్ల సమాచారం సేకరణ, హైదరాబాద్ వేదికగా బట్టబయలైన వైనాన్ని గుర్తుచేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

## ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం..

### ల్యాండర్ దిగిన ప్రాంతానికి శివశక్తిగా నామకరణం





బెంగుళూరు: చంద్రయాన్-3 మిషన్‌ను అత్యంత విజయవంతంగా చేపట్టిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలను ఇవాళ ప్రధాని మోదీ కలిశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 23వ తేదీని ఇక నుంచి జాతీయ అంతరిక్ష దినోత్సవం గా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇక చంద్రయాన్-3కి చెందిన విక్రమ్ ల్యాండర్ దిగిన ప్రాంతాన్ని శివశక్తిగా నామకరణం చేస్తున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. బెంగుళూరులోని ఇస్రో టెలిమెట్రీ ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్వర్క్ మిషన్ కంట్రోల్ కాంప్లెక్స్‌లో శాస్త్రవేత్తలను మోదీ కలిశారు. చంద్రుడిపై చంద్రయాన్-2 జ్ఞాపకాలను వదిలి వెళ్లిన ప్రాంతాన్ని తిరంగాగా నామకరణం చేస్తున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. భారత్ సాగించిన ప్రతి ప్రయత్నానికి ఇస్రో స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. విఫలమనేది అన్నింటికీ అంతం కాదు అన్న సత్యాన్ని గుర్తు చేస్తుందన్నారు. చంద్రయాన్-3లో మహిళా శాస్త్రవేత్తలు కీలక పాత్ర పోషించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. భవిష్యత్తు తరాల ప్రజలు ఆ శివశక్తి ప్రదేశాన్ని తమకు ప్రేరణగా తీసుకుంటారని భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజల సంక్షేమమే తమ నిబద్ధత అని తెలిపారు.

## పండుటాకులకు ఆసరాగా నిలుస్తున్న వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్...




(వివరాలు 2లో..)





## వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ట్రిబ్యునల్

### కర్నూలులో ప్రారంభించిన జస్టిస్ కృష్ణమోహన్

కర్నూలు లీగల్ :వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో ప్రజలకు సత్వర న్యాయం అందించేలా వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ పని చేయాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి,కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఆకాంక్షించారు. కర్నూలులో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చారిత్రక ప్రాముఖ్యత కలిగిన కర్నూలులో రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ట్రిబ్యునల్‌ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే కర్నూలులో లోకాయుక్త, హ్యూమన్ రైట్స్ కమిషన్, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వంటి సంస్థలు ఏర్పాటయ్యాయని, వీటికి అదనంగా వక్ఫ్ బోర్డ్ ట్రిబ్యునల్ కూడా చేరిందన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, సంబంధిత అంశాలలో సమర్థవంతంగా న్యాయం అందించాలన్నదే వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ లక్ష్యమని తెలిపారు.



# పండుటాకులకు ఆసరాగా నిలుస్తున్న వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్...

**వృద్ధులకు సహాయ, సహకారాలు అందించడం మన ధర్మం... తట్టి అర్జున్ రావు.....**

**సామాజిక స్పృహ లేని జీవితం వ్యర్థం...: మదర్ థెరిస్సా పుట్టినరోజు సందర్బంగా వృద్ధులకు ఉచిత మెడికల్ క్యాంప్, మందుల పంపిణీ కార్యక్రమం లో పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు**











విజయవాడ ఆగస్టు 25 (ప్రజాపాలన ప్రతినిధి): నగరంలోని సామాజిక స్పృహ కలిగిన కొంతమంది కలిసి వయోభారంతో ఇబ్బంది పడుతూ కుటుంబాలకు భారమవుతున్న వృద్ధులకు ఏదైనా సహాయ సహకారాలు అందించాలి అప్పుడే జన్మ సార్ధకం అవుతుంది అనే ఒక సదుద్దేశంతో సుమారు 17 సంవత్సరాల క్రితం వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి నాటి నుండి నేటి వరకు ప్రతి నెల సుమారు మూడువేల రూపాయల విలువ గల నిత్యావసరాలను వృద్ధులకు విరాళంగా ఇస్తూ ఎంతోమందికి ఆదర్శంగా వృద్ధ చారిటబుల్ ట్రస్ట్ ను ముందు వరుసలో నిలిపారు. వృద్ధులకు నిత్యవసరాలే కాకుండా వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఆదివారం ఈ ట్రస్ట్ ద్వారా అనేకమంది డాక్టర్ల పర్యవేక్షణలో ఉచిత మెడికల్ క్యాంప్ మరియు అవసరమైన మందులను ఇవ్వడం జరుగుతుంది. అంతేకాక ఇలాంటి ప్రోగ్రాం చేయడానికి ప్రతి నెల ఒకరు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడమే కాక వారి బంధువులు స్నేహితుల ద్వారా కూడా ఈ వయో వృద్ధ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధులకు ఇబ్బందులు రాకుండా చూడడం జరుగుతుంది. దానిలో భాగంగా ఈనెల విరాళాలు లయన్ దేవినేని కిషోర్ కుమార్ మరియు జోనీ కుమారి ల ద్వారా నిత్యావసర సరుకులు ఏర్పాటు చేసి విజయవాడ రోకళ్ళ పాలెం దుర్గాపురం విమ్స్ మదర్ థెరిసా నర్సింగ్ కాలేజీ లో ( విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) అధినేత తట్టి అర్జునరావు ఆధ్వర్యంలో చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చల్లా హరికుమార్, వైస్ చైర్మన్ లయన్ సోలంకి, ముఖ్యఅతిథి స్నేహ సంస్థల అధిపతి పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఏపీ స్టేట్ స్పోక్స్ పర్సన్ నమ్మి అప్పారావు యాదవ్, టీవీ9 చీఫ్ రిపోర్టర్ ఎం పుల్లారావు, మరో అతిధి చౌదరి, పి రూపవతి నోబుల్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ప్రముఖ కాంట్రాక్టర్ పి శేషగిరిరావు, టి శంకర్ హైకోర్టు న్యాయవాది సింగయ్య గౌడ్ తదితరులు వృద్ధులకు సరుకులు ఉచితంగా పంపిణీ చేశారు. మానవతా మూర్తి మదర్ థెరిసా పుట్టినరోజున ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకం. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన అతిధులను సన్మానించారు . డాక్టర్ చల్లా హరికుమార్ మాట్లాడుతూ .....కరోనా సమయంలో వ్యాధి బారిన పడిన ఎంతో మంది రోగులకు వైద్యం అందించడం జరిగింద న్నారు. అంతే కాక అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు.

**విజయ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అధినేత తట్టి అర్జునరావు మాట్లాడుతూ...**

వయోవృద్ధ చారిటబుల్ ట్రస్ట్ 11 మంది సభ్యులు ఇదే విధమైన సహాయ సహకారాలు అందిస్తూ ప్రతినెల ఎంతో ఉత్సాహంతో సేవ చేస్తున్నారు అని సభ్యులను అభినందించారు. నేటి దాత దేవినేని కిషోర్ కుమార్ గురించి మాట్లాడుతూ వృద్ధులుకే కాక జీవరాసులకు కూడా ఆహారం విషయంలో గాని ఆరోగ్యం విషయంలో గాని ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సభ్యులందరూ మానవతా దృక్పథంతో "మానవసేవే మాధవసేవ " అనే విధంగా ఉండేలా కార్యక్రమాలు చేయటం జరుగుతుందని అన్నారు .

**ముఖ్య అతిధి కె.శివ భాగ్య రావు ఐఆర్ఎన్ (విఆర్ఎన్) మాట్లాడుతూ ..**

ట్రస్ట్ ద్వారా ప్రతి నెల సామాజిక సేవ చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు. రుపాయి డాక్టర్ గా పేరు గాంచిన డాక్టర్ చల్ల హరికుమార్ గారి సేవలను కొనియాడారు. సోలంకి సేవలను మరియు ఈనెల విరాళాలు ఇచ్చిన దేవినేని కిషోర్ కుమార్, జోనీ కుమారి అభినందించారు. సంవత్సరాల తరబడి ఇలాంటి కార్యక్రమం నడిపించాలంటే దాతలు ముఖ్యమని అలాగే ఆ దాతలు సేవలను పొందిన వారు కృతజ్ఞతగా వారి గురించి కొంతమంది అయినా ప్రజలకు తెలియజేస్తే ఇంకొంతమంది సేవ చేయడానికి ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్నారు . ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల రాబోవు రోజులలో పేదరికం తగ్గి గుడిసెలు లేని, ఆడవారిపై లైంగిక దాడులు, అత్యాచారాల అనే మాట వినబడని సమాజం, హత్యలు రౌడీయిజాలు లాంటివి లేని సమాజం తయారవ్వాలి అని నేటికీ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పైబడిన ఇంకా ఇలాంటి ఘోరమైన ఘటనలు జరుగుతూనే ఉన్నాయి అని ఇలాంటి సేవా గుణం ఉన్న మంచి వ్యక్తులు సమాజంలో పెరిగితే అలాంటి దుర్మార్గమైన ఆలోచనలు తగ్గుతాయని శివ భాగ్య రావు అన్నారు.









## నేడు విజయవాడలో పార్స్ నూతన కమిటీలపై అవగాహన సదస్సు...



విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి): పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) యొక్క ఆశయాలు సాధించడానికి ఏర్పాటు చేయబోయే నూతన రాజకీయ పార్టీకి కమిటీలఏర్పాటు,మేనిఫెస్టో మీద చర్చించటానికి విజయవాడ లో సదస్సు ను ఏర్పాటు చేయనున్నారు. ఈ సభకు ముఖ్య అతిధిగా పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యరావు హాజరై బహుజన నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు.

75 సంవత్సరాల నుంచి అడుక్కుంటూనే ఉన్నామనిఈ అలవాటుకు స్వస్తి పలికి అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ఫ్యూజన్ పద్ధతిలో అసెంబ్లీ సీట్లు దక్కని మతాలని ,కులాలని కలుపుతూ ,మీడియా సహకారంతో రాజ్యాధికారం దక్కించుకుందామని ఈ కార్యక్రమంలో ఆయన తెలిపారు.ముస్లిమ్స్ ,క్రిస్టియన్స్ ని యాదవ్, గౌడ ని పద్మశాలీలు, కాపులు ని 5 మాదిగలు నిచాకలి ,మంగలి, డి ఎన్ టి ,ఏరుకుల యానాది ని ఇలా కలుపుతూ మిగిలిన కులాలు మద్దతుగా నిలబడి ఎక్కువ అసెంబ్లీ స్థానాలను గెలుద్దామని ఆయన పేర్కొన్నారు.

## మదర్ థెరిస్సా 113వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చిర్ల



కొత్తపేట నియోజకవర్గం, ప్రజా పాలన ప్రతినిధి: డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం రావులపాడు గ్రామ పంచాయతీనందు భారతరత్న మదర్ థెరిసా 113 వ జయంతి మహోత్సవమును మదర్ థెరిసా ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఫౌండర్ డాక్టర్ దిడ్ల కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా కొత్తపేట శాసనసభ్యులు ప్రభుత్వ విప్ చిర్ల జగ్గి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాల వేసి కేక్ ని కట్ చేసి ఆమె చేసిన సేవలను చూసి కిషోర్ ఆశ దంపతులు గత 15 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో దివ్యాంగుల పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి సేవలు చేస్తున్నారని కొనియాడారు. వృద్ధులకు ఏర్పాటుచేసిన రగ్గులు దుప్పట్లు పంచిపెట్టారు.

## విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులు మత ప్రచారం, కుల ప్రస్తావనలు తీసుకొస్తే కఠిన చర్యలు: కేసలి అప్పారావు



స్పెషల్ కరస్పాండెంట్, ప్రజాపాలన : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు వివిధ మతాలకు,కులాలకు,వర్గాలకు అతీతంగా విద్యా బోధన చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సూచించారు.ఇటీవల కాలంలో కొన్ని జిల్లాలలో ఉపాధ్యాయులు మత ప్రచారాలు చేస్తున్నట్టు కమిషన్ దృష్టికి వచ్చిందని , హిందూ , క్రైస్తవం, ముస్లిం,ఇస్లాం, జైన్,సిక్కు మొదలగు ఏ విధమైన మతాలను పాఠశాలల్లో ప్రచారం ,బోధించడం చేయకూడదని, అలా నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం చేసినట్లు అయితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నీతి,న్యాయం , సేవా గుణం వంటివి నేర్పించాలని తెలిపారు.విద్యార్దులు సున్నిత మనస్తత్వం కలిగి ఉంటారని, వారి మనస్సులో కుల,మత,వర్గ భేదాలు వంటి బీజాలు నాటకుండ చూడాలని, విద్యార్దులు మనోభావాలు దెబ్బతినేలా ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది ప్రవర్తించరాదని సూచించారు. విద్యార్ధులు వారి యొక్క తమ తమ కుల మత ఆచారాలకు,సంస్కృతి,సంప్రదాయాలుకు అడ్డుచెప్పరాదని వాటికి విరుద్ధంగా వారిపై ఒత్తిడి తీసుకొని రాకూడదని తెలిపారు.రాష్ట్రంలో ఎక్కడైన ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలులో,వసతి గృహాల్లో ,పునరావాస కేంద్రాలలో ఇటువంటి నిభందనలను ఉల్లంఘించినట్టు కమిషన్ వారి దృష్టికి వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఉపాధి కూలీల సంఖ్యలను పెంచండి

తిరుపతి జిల్లా, పాకాల మండలం, ఆగస్టు 26, (ప్రజాపాలన న్యూస్): మండలంలో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడి పద్మలత పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది కంటే ఈ ఏడాది ఉపాధి హామీ కూలీల సంఖ్య తక్కువగా ఉందని పురోగతి సాధించాలని సిబ్బందికి సూచనలు చేశారు. కూలీల సంఖ్య తగ్గడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కూలీలకు అవగాహన కల్పించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించిన సౌకర్యాలను వివరించాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ ఏపీవో దీప ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి అండగా నిలిచిన తెదేపా నేతలు



భీమవరం, ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి) : గత 25 సంవత్సరాలుగా టిడిపి జాతీయ కార్యాలయంలో అటెండరుగా పనిచేస్తున్న పలికే శ్రీనివాసరావు (వాసు) కుమార్తె సంధ్య విదేశీ విద్యకు టిడిపి బిసి నేతలు ఆర్ధిక సహాయం చేశారు. పేద విద్యార్థిని సంధ్య టిడిపి సహకారంతో 6వ తరగతి నుండి ఫార్మసీ వరకూ అభ్యసించింది. అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసానికి ఆమెకు అవకాశం లభించింది. ఈ నేపథ్యంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, కృష్ణబలిజ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు గంటా త్రిమూర్తులు, టిడిపి నర్సాపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి, శెట్టిబలిజ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు వీరవల్లి శ్రీనివాస్, నర్సాపురం పార్లమెంట్ గౌడ సాధికార సమితి కన్వీనర్ వీరమల్లు సూరిబాబు లక్ష రూపాయలను శనివారం నాడు మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు టి.డి జనార్ధన్ చేతుల మీదుగా విద్యార్థిని తండ్రి వాసుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ కు శుభాకాంక్షలు తెలిపిన సీతారామలక్ష్మి




భీమవరం, ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రలో నూజివీడు వద్ద లోకేష్ ను స్వయంగా కలిసి యువగళం పాదయాత్ర విజయవంతంగా ముందుకు సాగుతున్నందున లోకేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఎటువంటి విశ్రాంతి, అలసట లేకుండా నిర్విరామంగా రోజుకు 12 గంటల పాటు యువగళం పాదయాత్రతో ప్రజాగళంతో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న నారా లోకేష్ దంపతులు నిండు నూరేళ్లు ఆరోగ్య ఐశ్వర్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలలో లోకేష్ యువగళం పాదయాత్ర రేపటి నుండి ప్రారంభమై రెండు వారాలు పాటు రెండు జిల్లాలలో కొనసాగుతుందని తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులందరూ యువగళం పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా సీతారామలక్ష్మి కోరారు.

## నరసరావుపేట పట్టణంలో మరొక అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి ): నరసరావుపేట పట్టణంలోని పెద్ద చెరువు 1వ లైనులో అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రానికి నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీ శివశంకర్ లోతేటి గారు కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కలెక్టర్ తో కలసి మాట్లాడుతూ నరసరావుపేటకు 2 అర్బన్ ప్రైమరీ ఆరోగ్య కేంద్రాలను కేటాయించడం జరిగిందని గత నెలలో బాబా పేటలో ఒక కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఇప్పుడు భూమి పూజ చేసిన కేంద్రాన్ని జనవరి-24 నాటికి పూర్తి చేసి స్థానిక ప్రజలకు సేవలు అందిచేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గర్భిని స్త్రీలకు, బాలింతలకు మరింత దగ్గరలో సేవలు అందించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నగరపాలక కమీషనర్ గారు, ఇన్చార్జి డిఎంహెచ్ఓ గారు, డి.సి.హెచ్.యస్ డా.రంగారావు గారు, తహసీల్దార్ గారు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి పట్టణం హౌసింగ్ బోర్డ్ దగ్గర ఆర్ జి ఆర్ కళ్యాణమండపం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. ఈ ప్రారంభోత్సవానికి పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపం మేనేజింగ్ డైరెక్టర్ బదిరెడ్డిని శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వైసిపి నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యి రాబోయే ఎన్నికల గురించి చేశారు.

## అత్యంత వేడుకగా కొవ్వలి జన్మదిన వేడుకలు



నరసాపురం ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను శనివారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఈ వేడుకల్లో పాల్గొని బర్త్ డే కేకును కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి సేవాభావాలు కలిగిన వ్యక్తి కొవ్వలి రామ్మోహన్ నాయుడని అన్నారు. కొవ్వలి కుటుంబంతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు. కొవ్వలి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి సమాజానికి రామ్మోహన్ నాయుడు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని విద్యార్థి దశ నుంచి కొవ్వలి రాజకీయాల పట్ల ఆసక్తి చూపేవారని అన్నారు. ముందుగా అమెరికాలో ఉన్న కొవ్వలి రామ్మోహన్నాయుడుకు తెదేపా కార్యాలయం నుంచి పార్టీ శ్రేణులతో కలిసి సామాజిక మాధ్యమంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో పార్టీ నాయకులు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, కొప్పాడ రవీంద్ర, భూపతి నరేష్, అధికారి అనంత రామారావు, పొన్నాల నాగబాబు, కోటిపల్లి బ్రహ్మానందం, జక్కం శ్రీమన్నారాయణ, వాతాడి ఉమా, సంకు భాస్కర నాయుడు, గుబ్బల నాగరాజు, జోగి పండు, కత్తిమండ ముత్యాలరావు, కొలచన పద్మ, తిరుమాని శశిదేవి, మల్లాడి మూర్తి, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, పెమ్మాడి శ్రీదేవి, నండా రామకృష్ణ, కాగిత వెంకటేశ్వరరావు, గుడాల సునీత రాణి, నిమ్మకాయల గోపాలరావు, అరేటి వేణు, కోరాడ పాపారావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## పల్లె ప్రగతిని చూసి ఆదరించండి..

**అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు – రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు – గడప గడపలో వివరించిన చెవిరెడ్డి లక్ష్మీ**



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ఆగస్టు 26, (ప్రజాపాలన న్యూస్): గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో పల్లెల్లో జరిగిన ప్రగతి.. కులం, మతం, ప్రాంతం, వర్గం, పార్టీ అన్న తేడాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ పంపిణీ చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు.. ఆపదలోనూ.. ఆనందంలోనూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందించిన సేవను గుర్తు పెట్టుకుని వచ్చే ఎన్నికల్లో తన బిడ్డ, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని చంద్రగిరి ఎమ్మెల్యేగా ఆదరించి ఆశీర్వదించాలని చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి చేశారు." తిరుపతి రూరల్ మండలం పైడిపల్లి గ్రామంలో శనివారం చంద్రగిరి ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ గడపగడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ శివార్లలోకి చేరుకున్న గ్రామస్తులు ముందుగా ఆమెను శాలువలతో సత్కరించి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులతో కలసి గ్రామ దేవతలకు పూజ చేసిన చెవిరెడ్డి లక్ష్మీ ఆ తర్వాత స్థానిక ప్రజా ప్రతినిధులను వెంటబెట్టుకుని ప్రతి గడపకు వెళ్లి తన భర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును, గ్రామంలో జరిగిన అభివృద్ధి, జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే గ్రామంలో చేయాల్సిన అభివృద్ధి పనులపై స్థానికులను అడగి తెలుసుకున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూపించిన చెవిరెడ్డి లక్ష్మీకి అక్కడి గ్రామస్తులు అడగకుండానే అన్నీ చేస్తున్నారు, చెవిరెడ్డి బిడ్డను తమ ఇంటి బిడ్డగా ఆదరించి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తామని మాట ఇచ్చారు. ప్రధానంగా గ్రామంలోని పెద్దలు, మహిళలు చెవిరెడ్డి కుటుంబం పట్ల చూపించిన ఆదరన ఆప్యాయతలకు ఆమె క్రుతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పెద్దలు, మహిళలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాదెలపాలెంలో టీడీపీ మహాశక్తి కార్యక్రమం



గోకవరం ఆగస్టు 26 ప్రజాపాలన: తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టినటువంటి మినీ మేనిఫెస్టోలో భాగమైన మహాశక్తి అనే కార్యక్రమమును గోకవరం మండలం గాదెలపాలెంలో శనివారం నాడు చేపట్టినారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జగ్గంపేట మాజీ శాసనసభలు జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు గ్రామ టిడిపి నాయకులు గళ్ళ రాము,గళ్ళకృష్ణ, వై నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమమును చేపట్టినారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. మహానాడు వేదికగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టోను ప్రకటించడం జరిగిందని ఆ మేనిఫెస్టోలోని మహాశక్తి(మహిళా శక్తి) ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల ప్రతి మహిళకు నెలనెలా 1500 రూపాయలు టిడిపి ప్రభుత్వం ఇస్తుందని నాయకులు తెలిపారు. అదేవిధంగా ఇంట్లో చదువుకున్న ఎంతమంది ఉన్నా వారందరికీ తల్లికి వందనం పథకం పేరుతో ప్రతి ఒక్కరికి 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెరిగిన గ్యాస్ రేట్లు దృష్టిలో ఉంచుకొని ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వబడునని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ, పాలూరి బోసుబాబు,కంచుమర్తి రాఘవ,దాపర్తి సీతారామయ్య,ఉంగరాల రాము,కోట సత్యవతి, పోలినాటి ధర్మానంద కుమారి, నకిరెడ్డి సూర్యావతి, రాపాక లక్ష్మి, చెక్కా మరియ, గుమ్మల అనంతలక్ష్మి, గొల్లవెల్లి శ్రీదేవి, గెద్దాడ సత్యవేణి, తిప్పన సత్యవతి, గొల్లవెల్లి వరలక్ష్మి, ఎల్లాడి అమ్మాజీ, గుండుపల్లి సుజాత తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు పేదల పాలిట వరం



నరసాపురం, ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉచిత వైద్య శిబిరాలు పేదల పాలిట వరమని కొవ్వలి ఫౌండేషన్ నిర్వాహకులు కొండా జయలక్ష్మి శ్రీధర్ అన్నారు. శనివారం స్థానిక తెలగా కళ్యాణ మండపంలో కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదుకు చెందిన మా ఈ.ఎన్.టి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చెవి, ముక్కు, గొంతు సంబంధిత ఉచిత వైద్య శిబిరాన్ని జయలక్ష్మి శ్రీధర్ ప్రారంభించి మాట్లాడారు. కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు జన్మదినం సందర్భంగా ఈ అధునాతన వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి ఉచితంగా వైద్య సేవలతో పాటు రూ. 3 వేలు ఖరీదు చేసే వీడియో ఎండోస్కోపీ, ఆడియో మెటరి పరీక్షలు ఉచితంగా అందించామని అన్నారు. కొవ్వలి ఫౌండేషన్ ద్వారా సమాజానికి చేస్తున్న సేవలను వారు కొనియాడారు. డాక్టర్ అక్షిత్ మాట్లాడుతూ 250 మందికి పైగా ఈ వైద్యశిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించామని 40 మందికి వినికిడి యంత్రాలు, 35 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల రియంబర్స్ మెంట్ సదుపాయం కలదని హెల్త్ క్యాంప్ కో ఆర్డినేటర్ జీ రామారావు చెప్పారు.

## పేరూరులో మీటర్ల జాతర



తిరుపతి, ఆగస్టు 26, (ప్రజాపాలన న్యూస్): పేరూరు(తిరుపతి రూరల్): తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలో విద్యుత్ మీటర్ల జాతర నెలకొంది. దాదాపు 7 సంవత్సరాలుగా కరెంట్ కనెక్షన్ లేకుండా చీకటి బ్రతుకులతో చితికిపోయారు. ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో వారి జీవితాల్లో వెలుగులు నింపారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత ప్రాతపదికన విద్యుత్ కనెక్షన్ కు అవకాశం కల్పించారు. శనివారం పేరూరు పంచాయతీలోని ధర్మరాజుల ఆలయం ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. లబ్ధిదారులకు మీటర్ కనెక్షన్లకు అవసరమైన ఎన్ఓసీలను తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందజేశారు. మొదటి దశలో 365 మందికి స్వయంగా మోహిత్ రెడ్డి ఎన్ఓసీ లను అందించారు. లబ్ధిదారులు సైతం మోహిత్ రెడ్డి కి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. తుమ్మలగుంట, పేరూరు వేరు వేరు కాదు. రెండో నా సొంత పంచాయతీలే అన్నారు. డీకేటి, కాలువ పోరంబోకు స్థలాలలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంతో విద్యుత్ కనెక్షన్ లకు గతంలో అభ్యంతరాలు తెలిపారన్నారు. ఏళ్లుగా ప్రజలు నివాసం ఏర్పరుచుకుని ఉంటున్నారు. ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామన్నారు. ఇందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి అభినందనీయమని కొనియాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ మీటరు మంజూరు చేయడం మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు. అదనపు రుసుం ఎవరికీ చెల్లించవద్దు. అవినీతి రహితంగా మీటర్ల జారీ ప్రక్రియ జరగాలని స్పష్టం చేశారు. సీఎం మోహన్ రెడ్డి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసే అభివృద్ధి ప్రజలకు బాగా తెలుసన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన,వసతి దీవెన, రైతు భరోస వంటి అనేక పథకాల ద్వారా నగదు నేరుగా పేదల అకౌంట్ లలో జమ అవుతుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోలా జన్మభూమి కమిటీలు లేవన్నారు. ఎవరి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రజలకు చేరుతుందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడా జరగనంత గా అభివృద్ధి చేసి చూపుతున్నారని వివరించారు.

24బై7 విద్యుత్ కు సబ్ స్టేషన్ నిర్మాణం

పేరూరు పరిధిలో మీటర్ల ఏర్పాటు క్రమంలో అదనపు విద్యుత్ లోడ్ పెంచేందుకు ప్రత్యేకించి సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలో కార్యరూపం దాల్చనుందని వెల్లడించారు. ఇప్పటికే మీటర్లు, స్తంభాలు, విద్యుత్ లైన్ లు ఏర్పాటుకు ప్రభుత్వం రూ.12 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇకపై మీకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని ధైర్యంగా ఉండాలంటూ పేరూరు వాసులకు సూచించారు. త్వరలో ఇంటి పన్నులు కూడా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ఓసి ల ద్వారా దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో విద్యుత్ మీటర్ ను అందజేస్తారని తెలిపారు. పేరూరు పరిసర ప్రాంతాల్లో 24%౩%7 విద్యుత్ ను అందించేందుకు జూ పార్కు, సి.మల్లవరం, గొల్లపల్లి, వకుళామాత ఆలయం వద్ద సబ్ స్టేషన్ ల నిర్మాణం త్వరలో పూర్తవుతుందన్నారు. ఇందుకు దాదాపు రూ.30 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేశామని విశ్వసిస్తేనే 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓటు వేసి ఆశీర్వదించాలని తుడా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రత్నమ్మ, పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు, ఉప సర్పంచ్ పరంధామ రెడ్డి, ఎంపీటీసీలు మూలం చంద్రమోహన్ రెడ్డి, నవనీతమ్మ, పార్టీ అధ్యక్షులు జానకిరామరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చెంచు మోహన్ యాదవ్, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి రెడ్డి, జాన్, మోహనాచారి, గణపతి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మామిడికాయ రైతులకు అవగాహన సదస్సు



కార్వేటినగరం(ప్రజాపాలన)ఆగస్ట్ 26 మండలంలో ఉన్న మామిడి రైతులకు జిల్లా ఉద్యాన శాఖ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాయ కోసిన తర్వాత 15-20 రోజుల మామిడి చెట్టుకు విశ్రాంతి ఇచ్చి తర్వాత బాగా పెరిగిన కొమ్మలను అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలను ఎండు కొమ్మలను పైభాగం1,2, కొమ్మలను కత్తిరించి గుబురు లేకుండా చేయాలని దీనివలన సూర్య రష్మీ సోకి చీడ మిడతల బెడద తగ్గుతుందని తెలియజేశారు. ఎండిన పూత కాడల ద్వారా ఎండు తెగులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. కనుక తొలగించాలని తెలియజేశారు. కత్తిరింపులు చేసిన వెంటనే 10 గ్రాములు ఒక లీటర్ నీటికి కాపర్ ఆక్సి క్లోరైడ్ పిచికారి చేయాలని తెలిపారు. బెరడు తులిచే పురుగులను పెట్రోలు లేదా క్లోరి ఫైరీఫాస దూది తడిపి ఉంచి రంధ్రాలను ఎర్రమట్టితో కప్పివేయాలి తెలిపారు. క్రమంలో ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త హెడ్ రెడ్డి రామ్, మాట్లాడుతూ పది సంవత్సరాలు పైబడిన చెట్లకు రెండు కిలోల యూరియా ఐదుగురు సూపర్ ఫాస్ట్ మరియు1.5 యురేట్ ఆఫ్ ఫొటోస్ వేయాలని తెలిపారు. ఏపీఎంఐపి రమణారెడ్డి మాట్లాడుతూ చిన్న సన్న కారు రైతులు 90% పెద్ద రైతులకు 70% రైతు పరికరాలు అందజేయడం జరుగుతుంది. హార్టికల్చర్ ఏడి కోటేశ్వరరావు మాట్లాడుతూ మామిడి తోటలో జనుము జిలగ కలుపు దున్నాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ మార్కెట్ కమిటీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోపి వైయస్సార్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు,చందు రాజు వ్యవసాయ శాఖ అధికారి హేమలత ఏ ఈ ఓ లు గాయత్రి. హేమాద్రి, మామిడి రైతులు భరోసా కేంద్ర సిబ్బంది, ఉద్యాన శాఖ అధికారి లోకేష్ రైతులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే కుమార్తె పవిత్ర రెడ్డికి ఘన సన్మానం



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్.: ఏర్పేడు మండలం, పాపనాయుడుపేట గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ ద్రౌపతి సమేత పాండురంగ స్వామి అగ్నిగుండ మహోత్సవ నికి విచ్చేసిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే కుమార్తె పవిత్ర రెడ్డి ఘన సన్మానం ఆలయ సిబ్బంది చేశారు. ఈ 153 వ అగ్నిగుండ మహోత్సవంలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి సర్పంచ్ లలిత కరుణాకర్, ఎంపీటీసీ మునిరాజా, అర్జున్ బాబు, రోశయ్య ,బాబు ,అన్నమలై , వేల్మలై తదితరులు పాల్గొన్నారు .



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 27, ఆగష్టు 2023

# అంబేడ్కర్ మాటే నిజమవుతుందా?

ప్రపంచంలోని అతి పురాతన ప్రజాస్వామ్య వ్యవస్థల్లో ఒకదానికి సార్వభౌమాధికారి (రాజు లేదా రాణి) ఉన్నాడు. అయితే ఆ వ్యవస్థకు ఒక లిఖిత రాజ్యాంగం లేదు. అయినప్పటికీ ఇతర రాజ్యాంగబద్ధ ప్రజాస్వామిక దేశాలకు ఆ పురాతన ప్రజాస్వామిక వ్యవస్థ ఒక ఆదర్శ నమూనాగా ఉన్నది. 'రాజ్యాంగం' ప్రకారం బ్రిటన్‌లో పరిపాలన ఒక లిఖిత రాజ్యాంగం ఉన్న దేశాలలోని పరిపాలన కంటే అన్ని విధాల ఉత్కృష్టమైనది. డెన్మార్క్, స్వీడన్, నార్వే, స్విట్జర్లాండ్ మొదలైన దేశాలలోని పాలనా వ్యవస్థలను, చైనా, ఇరాన్, మియన్మార్ మొదలైన దేశాలలోని పాలనా వ్యవస్థలతో పోల్చి చూడండి. వి-డెమ్ ఇన్‌స్టిట్యూట్ అధ్యయనాలు తొలుత ప్రస్తావించిన దేశాలకు ఉదారవాద ప్రజాస్వామిక వ్యవస్థల జాబితాలో అగ్రస్థానమివ్వగా, మలి ప్రస్తావనలోని దేశాలను నిరంకుశ పాలనా వ్యవస్థల జాబితాలో అగ్రభాగాన ఉంచాయి.మరి మన భారత్ స్థానమేమిటి? ఉదారవాద, నిరంకుశ వ్యవస్థలకు మధ్యలో ఉంటుందని నేను భావిస్తున్నాను. మన దేశానికి ఒక లిఖిత రాజ్యాంగం ఉన్నది. అది సుదీర్ఘమైనది. డాక్టర్ అంబేడ్కర్, ఆయన సహచరులు రాజ్యాంగ ముసాయిదాను పూర్తి చేసేందుకు 2 సంవత్సరాల 11 నెలల, 17 రోజుల సమయం పట్టింది. రాజ్యాంగ సభలో జరిగిన చర్చలు ప్రజాస్వామిక వాదోపవాదాలకు, భిన్నాభిప్రాయాల ప్రకటనకు, నిర్ణయాలు తీసుకునే పద్ధతికి ఒక ఆదర్శప్రాయమైన నమూనాగా చెప్పి తీరాలి. 73 సంవత్సరాలుగా మనం ఆ రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్నాం. పార్లమెంటు ఆ మౌలిక శాసనంలో లోపాలు, దోషాలను కనుగొన్నప్పుడు, కనుగొనని సందర్భాలలోనూ పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరిస్తుంది. ఇంతవరకు మన రాజ్యాంగానికి మొత్తం 106 సవరణలు జరిగాయి. అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు రాజ్యాంగానికి బాహాటంగా తీవ్ర సవాళ్లు ఎదురయ్యాయని న్యాయ కోవిదులు విశ్వసిస్తున్నారు. రాజ్యాంగం ప్రచ్ఛన్న సవాళ్లు ఎదుర్కొన్న సందర్భాలు సైతం ఉన్నాయి. రాజ్యాంగాన్ని బలహీనపరిచేందుకు ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా అది దృఢంగా మనుగడ సాగిస్తూ జాతి పురోగమనానికి స్ఫూర్తినిస్తోంది. రాజ్యాంగబద్ధ పాలనకు విషమ సవాళ్లు ఎదురయినప్పుడు దేశ సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దుతోంది. ఈ క్రమంలో మన సుప్రీంకోర్టు తప్పులు చేసినప్పటికి వాటిని సత్వరమే సరిదిద్దుకున్నది. చేసిన తప్పులను ఒప్పుకునే వినయశీలత తనకు ఉందని సుప్రీంకోర్టు నిరూపించుకుంది.ఇటీవల సంభవించిన కొన్ని సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. నా అభిప్రాయంలో అవి రాజ్యాంగంపై ప్రచ్ఛన్న దాడులు. అవేమిటో వివరంగా చూద్దాం.

(1) ఆగస్టు 5, 2019న జమ్మూ-కశ్మీర్ రాష్ట్రాన్ని విభజించి, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలను సృష్టించారు. ఈ చర్య చట్టబద్ధతను పలువురు న్యాయస్థానాల్లో ప్రశ్నించారు. అయితే రాజ్యాంగానికి ఒక విడ్డూరమైన భాష్యంతో పార్లమెంటు పార్లమెంటును సంప్రదించి రెండోదాని 'అభిప్రాయాలను' తెలుసుకున్న తరువాత పార్లమెంటు జమ్మూ-కశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా కుదించివేసింది. ఇటువంటి అనుభవం భవిష్యత్తులో మరే ఇతర రాష్ట్రానికి వాటిల్లబోదనే హామీ ఏమీ లేదు.(2) ఢిల్లీ జాతీయ రాజధాని ప్రాంత ప్రభుత్వం (జిఎన్‌సిటిడి) 1992 నుంచి చెలాయిస్తున్న అధికారాలను హరించివేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రెండు సందర్భాలలో ఆర్డినెన్స్‌లను తీసుకువచ్చింది. ఆ రెండు సందర్భాలలోనూ సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వ చర్యను ఆమోదించలేదు. ఈ ఏడాది పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో కేంద్రం ఒక కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వానికి ఉన్న నియంత్రణాధికారాలను కేంద్రం నియమించే లెఫ్టినెంట్ గవర్నర్‌కు అప్పగించేందుకు ఆ చట్టాన్ని ఉద్దేశించారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే మంత్రులు పూర్తిగా లెఫ్టినెంట్ గవర్నర్, సివిల్ సర్వెంట్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి ఉంటుంది!(3) భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఒక రాజ్యాంగ సంస్థ. దానికి విస్తృత అధికారాలు ఉన్నాయి. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా నిర్వహించడంలోను, మన ప్రజాస్వామ్య నిబద్ధతను ప్రతీ ఐదేళ్లకొకసారి పునరుద్ఘాటించడంలోను ఈసీఐ పాత్ర కీలకమైది. అనూప్ బర్న్వాల్ కేసులో ఎన్నికల కమిషనర్లను నిష్పాక్షికంగా ఎంపిక చేసేందుకు సర్వోన్నత న్యాయస్థానం ఒక కొత్త నిబంధనను నిర్దేశించింది. దాని ప్రకారం ప్రధానమంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా ఉన్న ఒక కమిటీ ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేయవలసి ఉంటుంది. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ నిబంధనను పక్కనపెట్టి ఒక కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. దీని ప్రకారం ఆ ఎంపిక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి బదులు ఒక కేంద్రమంత్రి సభ్యుడుగా ఉన్నారు. పైగా ఈ సభ్యుడు ఎవరన్నది ప్రధానమంత్రే నిర్ణయిస్తారు! ఈ చట్టం న్యాయబద్ధమైన సవాళ్లను అధిగమించగలిగితే అది భారత ప్రజాస్వామ్య గమనాన్ని పూర్తిగా మార్చివేస్తుంది.(4) రాష్ట్ర శాసనసభలు బిల్లులను ఆమోదిస్తాయి. రాజ్యాంగ అధికరణ 200 ప్రకారం రాష్ట్ర గవర్నర్ సభ ఆమోదించిన బిల్లును ఆమోదించాలి లేదా సభ పునఃపరిశీలనకు పంపాలి లేదా రాష్ట్రపతి పరిశీలనకు నివేదించాలి. అయితే కొన్ని రాష్ట్రాల గవర్నర్లు ఇవేవీ చేయడం లేదు. బిల్లుపై ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేస్తున్నారు. రాజ్యాంగ విహిత అధికారాలను సక్రమంగా వినియోగించకపోవడం రాజ్యాంగాన్ని అమలుపరచడం అవుతుందా? (5) మణిపూర్‌లోని విషమ పరిస్థితులు రాజ్యాంగంపై తాజా దాడిగా పరిగణించాలి. ఆ రాష్ట్రం అంతర్గత చీలికలను చవిచూస్తోంది. కొండ ప్రాంతాల కుకీ ప్రజలు ఎవరూ ఇంఫాల్ లోయలోకి ప్రవేశించేందుకు వీలులేదు. ఇంఫాల్ లోయలోని మెయితీలు, కుకీలు అత్యధికంగా ఉన్న జిల్లాలలో అడుగుపెట్టలేరు. ఇంఫాల్‌లో జరగనున్న శాసనసభ సమావేశాలకు కుకీ సభ్యులు హాజరయ్యే పరిస్థితులులేవు ఈ పరిస్థితి రాజ్యాంగ పాలన కూలిపోవడం కాక మరేమిటి? రాజ్యాంగంలోని అధికరణ 356ను తొలగించడమే ఉత్తమం కాదూ? భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ నవంబర్ 25, 1949న రాజ్యాంగ సభలో వెలువరించిన తుది ఉపన్యాసంలో ఇలా అన్నారు: 'రాజ్యాంగం ఎంత మంచిదైనా, దానిని అమలుపరిచేవాళ్లు చెడ్డవాళ్లు అయితే అది కూడా చెడ్డదైపోవడం ఖాయంబీ రాజ్యాంగం ఎంత చెడ్డదయినా దానిని అమలుపరిచేవాళ్లు మంచివాళ్లయితే అది మంచిదవడం కూడా అంతే ఖాయం. రాజ్యాంగం పని తీరు కేవలం రాజ్యాంగ స్వరూపంపై మాత్రమే ఆధారపడి ఉండదు. రాజ్యాంగం దేశానికి శాసన నిర్మాణశాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖలను మాత్రమే అందించగలదు. ఈ మూడు శాఖలు ప్రజలపైన, వారు ఏర్పాటు చేసుకున్న రాజకీయ పార్టీలపైన ఆధారపడి పనిచేస్తాయి. రాజకీయ పార్టీలు ప్రజల కోరికలకు, వారి రాజకీయాలకు పనిముట్లుగా ఉంటాయి. భారత ప్రజలూ, వారి పార్టీలు ఎలా నడచుకుంటాయో ఎవరు చెప్పగలరు?' మీకు మీరే ప్రశ్నించుకోండి : మన పెద్దలు మనకు అందించిన రాజ్యాంగాన్ని మనం అమలుపరుస్తున్నామా లేక దాన్ని ధ్వంసం చేస్తున్నామా?

# నుహ్ లో హింస, విధ్వంసం వెనుక ...

హింస మొదలైనప్పుడు, అధికారులు తగిన రీతిలో స్పందించకపోవడం వల్లే పరిస్థితులు ఇంత దూరం వచ్చాయనే అభిప్రాయాన్ని స్థానికులు వెలిబుచ్చారు. హింసను నివారించడంలో అధికారుల వైఫల్యం గురించి మాట్లాడుతూ, మహిళా జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను చుట్టుముట్టిన మూకల నుండి ఆమెను రక్షించడంలో తాను సహకరించానని సీనియర్ న్యాయవాది రంజన్ చౌదరి అన్నారు. ఆమెను బయటకు తీసుకురావడానికి, రక్షణగా ఉండటానికి పోలీసులు నిరాకరించారు. ప్రచారంలో ఉన్న వీడియోలను పరిశీలించి, వాటిలో బహిరంగ బెదిరింపులకు దిగిన వారికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ నుహ్ అడిషనల్ ఎస్పీ ఉషా కుందూకు చేసిన అభ్యర్థనలను వారు పట్టించుకోలేదని చౌదరి అన్నారు.హర్యానా లోని నుహ్ కు, ఢిల్లీ నుండి గంట ప్రయాణం. ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న నుహ్ జిల్లాలో, పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత ఎక్కువ. ఈ ప్రాంతానికి మత ఉద్రిక్తతల చరిత్ర ఉంది. జులై 31న కూడా ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ధ్వంసమైన వాహనాలు, దగ్ధమైన దుకాణాలు భయోత్పాతాన్ని గుర్తుచేస్తాయి.ఇద్దరు హోమ్ గార్డులు, నలుగురు పౌరులు మొత్తం ఆరుగురు ఈ ఘర్షణల్లో చనిపోయారు. ఘర్షణల వార్తలు పల్వాల్, సోహ్నాతో పాటుగా నుహ్ కు పొరుగున వున్న గురుగ్రామ్, ఇతర ప్రాంతాల్లోనూ విన్పించాయి. గురుగ్రామ్ నడిబొడ్డున ఒక మసీదును దగ్ధం చేశారు. సెప్టెంబర్ నెలలో ఢిల్లీలో జరిగే జి-20 దేశాల శిఖరాగ్ర సమావేశాన్ని దృష్టిలో ఉంచుకొని దేశ రాజధాని ప్రాంతంలో, నుహ్ లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. పోలీసులు పెద్ద ఎత్తున ముస్లిం యువకుల్ని కట్టడి చేస్తూ చర్యలు చేపట్టి, మైనర్లను కూడా నిర్బంధించసాగారని స్థానిక ముస్లింలు ఆరోపించారు. ఆగస్టు 3వ తేదీ వరకు హింసకు సంబంధం ఉందన్న పేరుతో 176 మందిని అరెస్ట్ చేసి, 90 మందిని నిర్బంధించి, 93 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పోలీసుల సమాచారం ప్రకారం, విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి) నిర్వహించిన బ్రిజ్ మండల్ జలాభిషేక్ యాత్ర, శివాలయం నుండి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖేద్లా మోడ్ దగ్గరకు చేరినపుడు ఒక మతానికి చెందిన యువకులు ఆ యాత్ర పైన రాళ్ళు రువ్వడంతో సమస్య మొదలైంది. వాడి వేడి మాటలతో మొదలైన ఘర్షణ రాళ్ళ వర్షంగా మారిందని స్థానికులు అంటున్నారు. సామాజిక మాధ్యమంలో వచ్చిన వీడియోల్లో ఇరువర్గాల వారు కత్తులు, ఇనుప రాడ్లు, కర్రలు, తుపాకుల్లాంటి మారణాయుధాలతో కనిపించారు. యాత్రలో భాగస్వాములైన వందలాది మంది శివాలయంలో తలదాచుకున్నారు, తరువాత పోలీసులు వారిని బయటకు తీసుకొచ్చారు. ఆ వెంటనే సామాజిక మాధ్యమాల్లో, ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న నుహ్ లాంటి ప్రాంతాల్లో హిందువులకు రక్షణ లేదని, హిందూత్వ సంస్థల సభ్యులు కథనాలను వ్యాప్తి చెయ్యనారంభించారు. పోలీసులు పహారా కాస్తున్నప్పటికీ, ఆ రాత్రి గురుగ్రామ్ సెక్టార్57 లోని అంజుమన్ జమా మసీద్‌కు డిప్యూటీ ఇమామ్‌గా ఉన్న హఫీజ్ సాద్, మూక దాడిలో చనిపోయాడు. బీహార్ లోని సితా మర్హీకి చెందిన అతడు సంవత్సరం క్రితమే అక్కడికి వచ్చాడు. స్థానికుల కథనం ప్రకారం, అర్ధరాత్రి సమయంలో సాయుధ మూక మసీదుపై దాడి చేసి, నిప్పంటించింది. సాద్ సుమారు రాత్రి 2 గంటల సమయంలో చనిపోయాడని అతని సోదరుడు షాదాబ్ చెప్తున్నాడు. రాత్రి 11.30 గంటలకు సాద్ తన అక్కకు ఫోన్ చేస్తే, ఆమె బీహార్ తిరిగి వచ్చేయమని చెప్పగా, మసీదుకు రక్షణగా చుట్టూ పోలీసులు ఉన్నారని, భయపడాల్సిన అవసరం లేదని చెప్పాడు. దాడిలో ఛాతీపై అనేక కత్తిపోట్లు



పొడవడంతో చనిపోయాడని షాదాబ్ చెప్పాడు. మసీదులో ఉన్న మరో వ్యక్తిని కూడా తీవ్రంగా కొట్టి గాయపరిచారు. అతనింకా ఐసియూ లోనే ఉన్నాడు. నేరస్తులను గుర్తించే పనిలో ఉన్నామని, ఎఫ్ఐఆర్ నమోదు చేశామని పోలీసులంటున్నారు. ఈ హింసకు ప్రధాన ఉత్ప్రేరకంగా రెండు వీడియోలు పని చేసినట్లు కనిపిస్తోంది. ఒకటి, ఇద్దరు ముస్లింలను చంపిన నేరంలో ప్రధాన నిందితుడు, పరారీలో వున్న గోరక్షక దళ సభ్యుడైన మోనూ మనేసార్ వాట్సప్ ద్వారా పంపిన వీడియో. మరొకటి ఫరీదాబాద్ గోరక్షక బజరంగ్ ఫోర్స్ యూనిట్ ఇన్చార్జ్ బిట్టూ బజరంగీ జులై 31 ఉదయం 11 గంటలకు ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసిన లైవ్ వీడియో. విహెచ్‌పి యాత్రలో మోనూ మనేసార్ పాల్గొంటున్న ఉద్దేశ్యాన్ని బిట్టూ ఆ వీడియోలో చెప్పాడు. "నేను మీకు (ముస్లింలకు) ముందుగానే చెప్తున్నాను. మీ బావ గారు (మోనూ మనేసార్) ఇక్కడ సందర్శనకు వస్తున్నాడు. మేం మళ్ళీ మీకు చెప్పలేదని అనొద్దు. ఆయన కోసం పూలు, పూలదండలతో సిద్ధంగా ఉండండి" అని బిట్టూ బజరంగీ ఆ వీడియో ద్వారా చెప్పాడు.మోనూ మనేసార్ హర్యానాలో స్వయం ప్రకటిత గోరక్షకుడు. ఆవుల్ని దొంగ రవాణా చేస్తున్నారన్న అనుమానంతో ఫిబ్రవరి 16వ తేదీన బజరంగ్‌దళ్ సభ్యులు నాసిర్, జునైద్‌లను కిడ్నాప్ చేసి, హత్య చేసిన నేరాల్లో మోనూ ప్రధాన నిందితుడు. కారు లోకి ఎక్కించి, సజీవ దహనం చేయడానికి ముందు వారిని అనాగరికంగా కొట్టారు. వారిరువురూ రాజస్థాన్ లోని గోపాల్‌గఢ్ గ్రామానికి చెందిన వారు. నాసిర్, జునైద్‌లను హత్య చేసినందుకు మోనూపై మే నెలలో రాజస్థాన్ పోలీసులు కేసు మోపారు. కానీ, అతన్ని పట్టుకోలేక పోయారు. రాజస్థాన్‌లో కొన్ని ప్రాంతాలకు విస్తరించిన మేవత్‌లో ఈ కేసు ఒక సున్నితమైన సమస్యగా మిగిలింది. నుహ్ ను సందర్శించాలన్న మోనూ నిర్ణయంతో ఆగ్రహించిన కొందరు ముస్లిం యువకులను (బిట్టూ సవాల్‌కు ప్రతిస్పందనగా) ఎదురు దాడి చేయడానికి సిద్ధంగా ఉండేట్లు ఉసిగొల్పారు. "సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పోస్ట్ చేసినపుడు, ఆ ప్రాంత ప్రజల మానసిక స్థితి పూర్తిగా మారిపోయింది. జునైద్, నాసిర్‌ల హత్య కేసులో మోనూ నిందితుడు. ప్రజలు భావోద్వేగాలకు లోనయ్యారు. అయితే అక్కడ ఏమీ జరగనట్టు, మోనూ, నుహ్ సందర్శిస్తానని చెప్పాడు" అని ఉలామా-ఈ-హింద్ సభ్యుడు ముఫ్తీ సలీం చెప్పాడు. ఆగస్ట్ 1వ తేదీన విహెచ్‌పి, బజరంగ్‌దళ్, జమైత్ ఉలామా-ఈ-హింద్ ప్రతినిధులు పాల్గొన్న శాంతి సమావేశానికి ఇతను కూడా హాజరయ్యాడు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ఉద్రిక్తతలు కొనసాగడంతో శాంతి సమావేశం వల్ల ఫలితం లేకుండా పోయింది. ముస్లిం యువకులను కోపోద్రిక్తులను చేసి, వారు ప్రతిస్పందించేలా చేయాలనే ఉద్దేశం లేనట్లయితే నాసిర్, జునైద్‌ల హత్యా నేరంలో నిందితుడైన మోనూను ఇక్కడికెందుకు ఆహ్వానించాలని- గాంధీగ్రామ్ నివాసి, నుహ్ లో టీ కొట్టు నిర్వాహకుడు అయిన మహమ్మద్ అయూబ్ అంటున్నాడు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఘర్షణలు సృష్టించాలనే ఉద్దేశ్యం విహెచ్‌పికి ఉందని అదే ప్రాంత నివాసి మౌజ్ ఖాన్ అభిప్రాయపడుతున్నాడు. బిజెపి హిందూత్వ ఎజెండాను ముందుకు తీసుకుపోయే లక్ష్యంతోనే ముస్లింలు అధిక సంఖ్యలో ఉండే ప్రాంతాల్లో ఇలాంటి ఘర్షణల్ని సృష్టించి, హిందువులు ప్రమాదంలో ఉన్నారనే కథనాలను వ్యాపింప చేస్తున్నారని ఆయన అన్నాడు. వచ్చే సంవత్సరం జరగబోయే సాధారణ ఎన్నికలు, హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో హిందువుల మద్దతు పొందే లక్ష్యంతోనే మేవాత్ ప్రాంతంలో మత ఉద్రిక్తతలు సృష్టించే ప్రణాళికను బిజెపి రచించిందని-శాంతి సమావేశ భాగస్వామి, స్వరాజ్ ఇండియా పార్టీ నాయకుడు యోగేంద్ర యాదవ్ అంటున్నారు. వీడియోల ద్వారా హింసను ప్రేరేపించిన బజరంగ్‌దళ్ సభ్యులకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. హింస మొదలైనప్పుడు, అధికారులు తగిన రీతిలో స్పందించకపోవడం వల్లే పరిస్థితులు ఇంత దూరం వచ్చాయనే అభిప్రాయాన్ని స్థానికులు వెలిబుచ్చారు. హింసను నివారించడంలో అధికారుల వైఫల్యం గురించి మాట్లాడుతూ, మహిళా జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను చుట్టుముట్టిన మూకల నుండి ఆమెను రక్షించడంలో తాను సహకరించానని సీనియర్ న్యాయవాది రంజన్ చౌదరి అన్నారు. ఆమెను బయటకు తీసుకురావడానికి, రక్షణగా ఉండటానికి పోలీసులు నిరాకరించారు. ప్రచారంలో ఉన్న వీడియోలను పరిశీలించి, వాటిలో బహిరంగ బెదిరింపులకు దిగిన వారికి వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ నుహ్ అడిషనల్ ఎస్పీ ఉషా కుందూకు చేసిన అభ్యర్థనలను వారు పట్టించుకోలేదని చౌదరి అన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఆ వీడియోలు ఇంకా చక్కర్లు కొడుతున్నాయి కాబట్టి అధికార యంత్రాంగానికి చర్యలు తీసుకునే ఉద్దేశం లేదనేది స్పష్టం అవుతుంది. సామాజిక మాధ్యమాల్లో బెదిరింపులకు గురిచేస్తున్న పోస్టులను తీసివేయలేదు, ఇబ్బందులకు గురిచేస్తున్న వారిని ముందు జాగ్రత్త చర్యగా నిర్బంధంలోకి తీసుకోలేదని విమర్శకులు అంటున్నారు. హింస చెలరేగిన తరువాత మాత్రమే ప్రభుత్వం ఆ ప్రాంతంలో ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేసి, దానిని ఆగస్టు 5 వరకు పొడిగించింది. ఈ క్రమంలో, పరిస్థితిని చక్కదిద్దడంలో అధికారుల తీరుపై బిజెపి పాలకపక్ష సభ్యులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. గురుగ్రామ్ ఎంపీ, కేంద్రమంత్రి రావు ఇంద్రజిత్ సింగ్, నుహ్ హింసపై మాట్లాడుతూ.... యాత్రలో పాల్గొన్నవారు కత్తులు, కర్రలు చేబూనడం సరైంది కాదన్నారు. వారికి ఆయుధాలెవరిచ్చారు? కత్తులు, కర్రలు పట్టుకుని ప్రదర్శనకు ఎవరు వెళ్తారు? అంతమాత్రాన అవతలివైపు నుండి ప్రేరేపిత చర్యల్లేవనడం లేదని ఆయన చెప్తున్నాడు. యాత్రకు అనుమతిచ్చే సందర్భంలో, యాత్రలో ఖచ్చితంగా ఆయుధాలు లేకుండా చూడాలని నిర్వాహకులకు చెప్పినట్లు నుహ్ డిప్యూటీ కమిషనర్, ప్రశాంత్ పన్వర్ మీడియాతో అన్నారు. 2016, ఫిబ్రవరిలో 10 రోజులపాటు రాష్ట్రాన్ని కలవరపరచిన హింసాత్మక జాట్ నిరసనల సందర్భంలో కూడా మనోహర్‌లాల్ ఖట్టర్ నాయకత్వం లోని ప్రభుత్వం మొద్దు నిద్ర పోయింది. అప్పుడు చెలరేగిన హింసను అదుపు చేయడంలో కూడా ప్రభుత్వం విఫలమైందనే ఆరోపణలు న్నాయి. ఈసారి హర్యానాలో చెలరేగిన హింస, పేద ముస్లింలు నివసించే ప్రాంతాలకు విస్తరించింది. వారు అధికారుల ఒత్తిడిని కూడా ఎదుర్కొనాల్సి వస్తోంది. ఆగస్టు 4న, అధికారులు నుహ్ లో ముస్లిం వలస కార్మికులకు చెందిన 250 గుడిసెలు, పాకలను కూల్చివేశారు. అయితే, ఇవి ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలని అధికారులు ఆరోపిస్తున్నారు. హింస వెనుకున్న కుట్రను బట్టబయలు చేసి, నేరస్తులను శిక్షిస్తామని ముఖ్యమంత్రి ఖట్టార్ అంటున్నారు. ఆస్తులు కోల్పోయిన వారికి నష్టపరిహారాన్ని ప్రకటించారు. మానేసార్‌ను పట్టుకునేందుకు వేట మొదలైందన్నారు. ఈ క్రమంలో ఆగస్ట్ 2వ తేదీన నుహ్, గురుగ్రామ్‌లో అల్లర్లు జరిగిన తర్వాత విహెచ్‌పి, బజరంగ్‌దళ్ తలపెట్టిన ప్రదర్శనలను నిలుపుదల చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో ఓ దరఖాస్తు దాఖలైంది. ప్రదర్శనల్లో ఎలాంటి విద్వేషపూరిత ప్రసంగాలు లేకుండా కేంద్రం హామీ ఇవ్వాలని, ప్రదర్శనలు నిర్వహించే సందర్భంలో భద్రతా కారణాల రీత్యా అదనపు బలగాలను మోహరింప చేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# మనిషంటూ లేనిచోట


అతను నాతో మాట్లాడాల్సింది
నేనైనా అతనితో మాట్లాడాల్సింది
మాటల్లేనపుడే కదా మనుషులు
మౌనంలోకి జారిపోతారు
లోలోపలి అఖాతాల్లోకి
కూరుకుపోతారుజి
ఎవరో ఒకరు మాట్లాడాల్సింది

మాటలతోనే కదా
తనచుట్టూ ఒక ప్రపంచముందని
తనకోసం పరితపించే
తనకంటూ మిగిలిన
ఒకానొక ప్రపంచముందని తెలిసేది
ఏకాంత ద్వీపమై

ఆలోచనల అలలతో
తన లోపలి తీరం
కొద్ది కొద్దిగా గుండె కోతకు
గురవుతున్నపుడుజి
మాట్లాడాల్సింది

దిగులు పొగ
తన హృది అంతా పరుచుకుని
ఊపిరాడక మనసంతా
ఉక్కిరిబిక్కిరవుతున్నపుడు
తప్పక మాట్లాడాల్సింది

చీకటిగదిలో ఆరిపోతున్న దీపం వంక
తదేకంగా చూస్తూ గడుపుతున్న



అతని గదితో ఎవరైనా మాట్లాడాల్సింది
నేనో నువ్వో అతనో ఆమో
ఎవరో ఒకరు తప్పక మాట్లాడాల్సింది

మాట్లాడటానికో

మనిషంటూ లేనిచోట
అతను శాశ్వతంగా
మౌనంలోకి జారిపోవటం
ఎంత విషాదం

**చిత్తలూరి**

## కీలక పదవి లభిస్తుందని నేను ఊహించలేదు: ఎన్.రఘువీరారెడ్డి



మడకశిర,ప్రజాపాలన 26బి08బి2023 : సీడబ్ల్యూసీ మెంబర్‌గా ఎంపికయ్యాక తొలిసారి మడకశిర వెళ్లిన మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డికి ఘనస్వాగతం లభించింది. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు రఘువీరారెడ్డికి సాదర స్వాగతం పలికారు.బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్‌లో కీలక పదవి దక్కించుకున్న రఘువీరారెడ్డికి అభినందనలు తెలిపారు. ఇక, ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌లో కీలక పదవి లభిస్తుందని తాను ఊహించలేదన్నారు సీడబ్ల్యూసీ మెంబర్‌గా ఎంపికైన రఘువీరారెడ్డి. నాలుగేళ్లుగా స్వగ్రామంలో వ్యవసాయం చేసుకుంటున్న తనకు పార్టీ పెద్ద బాధ్యత అప్పగించడం సంతోషంగా ఉందన్నారాయన. పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశా. నా సేవలు మరింత విస్తృతం చేస్తా అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ పెద్దలందరినీ కలుపుకొని ముందుకెళ్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తల అభిప్రాయం మేరకే రాజకీయం చేస్తానని ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రాంతీయ పార్టీలను గుర్తించి వాటిని కలుపు పోయే విధంగా అధిష్టానానికి సలహాలు ఇస్తా. నా గ్రామం నుండి దేశవ్యాప్తంగా అభివృద్ధి కోసం కృషి చేస్తానని ప్రకటించారు రఘువీరారెడ్డి.

## అనంతపురం
## తహసీల్దార్ కార్యాలయం వద్ద టెన్షన్..




అనంతపురం, ప్రజాపాలన 26బి08బి2023బి:అనంతపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉద్రికత్త నెలకొంది. కార్యాలయం ఎదుట మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. తన స్థలాన్ని బావ కుమారులు ఆక్రమించి దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఎమ్మార్వోకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని బాధిత మహిళ ఆరోపిస్తుంది. ఈ నేపథ్యంలోనే నాగలక్ష్మి పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడింది. వెంటనే గమనించిన కార్యాలయ సిబ్బంది బాధిత మహిళను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం నాగలక్ష్మి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. అయితే దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు మహిళ భర్త పేరు మీదనే స్థలం ఉందని వెల్లడించారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



సత్తెనపల్లి ప్రజాపాలన : జీవకోటికి ప్రాణవాయువు ను అందించే మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్మశాన వాటిక, ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అంబటి పలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైయస్సార్సీపి పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, నియోజకవర్గ నాయకుల పక్కాల సూరిబాబు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు యాసారపు బాబు, వార్డు కౌన్సిలర్లు నాయకులు ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధుని సన్నిధిలో ప్రత్యేక పూజలు



చిత్తూరు జిల్లా, కార్వేటినగరం, ప్రజాపాలన న్యూస్: గంగాధర నెల్లూరు నియోజకవర్గ కార్వేటినగరంలోని శిరిడి సాయిబాబా ఆలయం లో 16వ వార్షికోత్సవం శనివారం ఆలయ కమిటీ అధ్యక్షుడు బాలాజీ నాయుడు ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో హెూమము వెలిగించి వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఘనంగా భక్తి శ్రద్ధలతో కల శాలతో ఆలయ ప్రదక్షిణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి కుమార్తె కృపాలక్ష్మి పాల్గొని సాయినాధుని ఆశీస్సులు అందుకుని , భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లత బాలాజీ, సర్పంచ్ ధనుంజయ వర్మ, రాష్ట్ర నాయకుడు ధనంజయ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ పట్నం ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు, రామిశెట్టి రాజశేఖర్, శేఖర్ రెడ్డి పయనిరెడ్డి. చంద్రమోలిరెడ్డి మహిళలు నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పిసి పీఎన్‌డీటీ చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు





డోన్ ప్రజాపాలన ప్రతినిధి : అగష్టు 26 న మదర్ థెరిసా జయంతి సందర్భంగా మరియు పిసి పీఎన్‌డీటీ (గర్భస్థ పిండ పరీక్ష నివారణ) చట్టం పై విద్యార్థులకు అవగాహణ సదస్సుడోన్ పట్టణంలో సిద్ధార్థ జూనియర్ కళాశాల నందు సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రామాంజనేయులు అద్యక్షతన మానవతావాది అమ్మ మదర్ థెరిసా గారి జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు రామకృష్ణ, మధుశేఖర్, కృష్ణుడు, సురేష్ నాయుడు,మద్దయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రామాంజనేయులు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ లిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. మదర్ థెరీసా గారు ఆగష్టు 26, 1910 జన్మించారు. ఈమె అల్బేనియా దేశానికి చెందిన రోమన్ కాథలిక్. భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ అఫ్ ఛారిటీని మనభారతదేశంలోని కలకత్తా లో 1950 లో స్థాపించారు. 45 సంవత్సరాల పాటు మిషనరీస్ అఫ్ ఛారిటీని భారతదేశంలో మరియు ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ పేదలకు, రోగగ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ పరిచర్యలు చేసారు. మాల్కం ముగ్గేరిడ్జ్ చే రచింపబడిన సమ్ థింగ్ బ్యూటిఫుల్ ఫర్ గాడ్ అనే పుస్తకం మరియు డాక్యుమెంటరీ ద్వారా 1970 ల నాటికి మానవతావాది మరియు పేద ప్రజల మరియు నిస్సహాయుల అనుకూలురాలిగా అంతర్జాతీయ కీర్తిని పొందారు. ఈమె తన మానవసేవకు గాను 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని మరియు 1980లో భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్నను పొందారు. మదర్ థెరీసా మిషనరీస్ అఫ్ ఛారిటీ బాగా విస్తృతమై, ఆమె చనిపోయే నాటికి 123 దేశాలలో 610 సంఘాలను కలిగి కుష్టు మరియు క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలను, ఆహార కేంద్రాలను, బాలల మరియు కుటుంబ సలహా కార్యక్రమాలను, అనాథ శరణాలయాలను మరియు పాఠశాలలను స్థాపించింది. ఆమె అనేక మంది వ్యక్తులు, ప్రభుత్వాలు మరియు సంస్థలచే ప్రశంసింపబడిన మహెూన్నతమైన స్త్రీమూర్తి. ఈమె 5-9-1997స్వర్గస్తులైనారు. ఇటువంటి మహనీయురాలిని ఎల్లవేళలా స్మరించుకుంటూ విద్యార్థి దశ నుండే సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి, సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రామాంజనేయులు కోరారు. లిభ్రూణ హత్యలు నివారించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి. పిసి పీఎన్‌డీటీ (గర్భస్థ పిండ పరీక్ష నివారణ) చట్టం పై విద్యార్థులకు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి, డోన్ సిద్ధార్థ జూనియర్ కళాశా ప్రిన్సిపాల్ ఎం. రామాంజనేయులు అవగాహణ కల్పించారు. వారు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో మన దేశంలో గణాంకాలు పరిశీలిస్తే ఆడపిల్లల నిష్పత్తి తగ్గుతున్నది. కాలానుగుణంగా వస్తున్న మార్పులు వల్ల దంపతులు మగపిల్లాడు పుడితే బాగుంటుందని భావించడం వల్ల ఆడపిల్లల భ్రూణ హత్యలు జరుగుతున్నా కారణంగా ఇలాంటి హత్యలను నిలువరించేందుకు ప్రభుత్వం 1994లో పిసి పీఎన్‌డీటీ (గర్భస్థ పిండ పరీక్ష నివారణ) చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టం పై పూర్తిస్థాయిలో అవగాహనతో అక్రమ లింగనిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై సమాచారం అందించడానికి సమాజంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఈ చట్ట అమలుకు సహకరించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు. ఆడ మగ ఇద్దరూ సమానమేనని, లింగ వివక్ష చూపడం నేరమేనని అన్నారు. ఆడబిడ్డలను పుట్ట నిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దాం అని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. అలాగే సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి విద్యార్థులకు ఆరోగ్యం పై అవగాహణ కలిపించారు. ఆరోగ్యం పై జాగ్రత్తగా ఉండాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని , తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు ముక్కు,నోటికి చేతిరుమాలు అడ్డం పెట్టుకోవాలని ,నీళ్ళు శరీరాని తగ్గట్టుగా త్రాగాలని, ముఖ్యంగా పిల్లలు జంక్ ఫుడ్ తినరాదని, తగిన సమయం నిద్రపోవాలని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకూడదని, జ్వరం వచ్చిందంటే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని తెలిపారు.

## మాతృమూర్తి మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా నరేంద్ర వర్మ ఫ్రూట్స్ పంపిణీ



బాపట్ల జిల్లా ప్రజపాలన 26: మానవత్వనికి మారుపేరు మదర్ థెరిస్సా వేగేశన నరేంద్ర వర్మ విశ్వజనని, మహెూన్నత మాతృమూర్తి మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా బాపట్ల పట్టణం 1వ వార్డు బేతనీ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆ మహనీయురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ..ఈ సందర్భంగా మాట్లాడిన,నరేంద్ర వర్మసేవ యొక్క ఫలితం సంతృప్తి అంటూ సమాజ సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహెూన్నత వ్యక్తి మదర్ థెరిస్సా. పరాయి దేశం నుండి మన దేశానికి వచ్చి మిషనిరీస్ ఆఫ్ చారిటీ అనే సంస్థ ను స్థాపించి 40 ఏళ్ళ పాటు నా అన్నవాళ్ళు ఎవరు లేని అనాథ లకు, కుష్టు వ్యాధిగ్రస్తులకు సేవ చేసి మానవత్వాన్ని చాటుకున్న నిజమైన మాతృమూర్తి మథర్ థెరిస్సా .అనాథలంటే దేవుడి పిల్లలు వారికి సేవ చేయడం గొప్ప అదృష్టం అంటూ వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన ఆ విశ్వజనని ని నోబెల్ బహుమతి, మన దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డ్ ఇవ్వడం మనందరికీ గర్వకారణం.తన అసమనమైన సేవా దృక్పథంతో వేలాది మందికి పునర్జన్మ ను ప్రసాదించిన ఆ మహెూన్నత మాతృమూర్తి జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తూ ఆమె సామాజిక సేవ స్ఫూర్తిని మనలో కూడా నింపుకొని పేదలకు అండగా నిలుద్దాం అని నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సోముల ప్రసాద్,చెన్నూపాటి హైమావతి,బీరం మరియమ్మ,రమాదేవి,నజ్మ,మునగాల మహాలక్ష్మి,కిరణ్,పిట్టా రాజా రావు,సానాల నరసింహ రెడ్డి, షేక్ ఫరీద్,మందపాటి ఆంద్రయ,కొల్లూరి వెంకట రావు, దార అశోక్,యలవల వెంకటేశ్వర్లు,పరిశ రమేష్ గౌడ్,గేరా చార్లెస్,బొడ్డు గోవింద్, కృష్ణ గౌడ్, భావన్నారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సెయింట్ మదర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయం
### పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 26(ప్రజాపాలన ప్రతినిధి. ): సెయింట్ మదర్ థెరిస్సా 113వ జయంతి వేడుకలు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని పల్నాడు రోడ్ లో గల సెయింట్ మదర్ థెరిస్సా గారి విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మరియు నరసరావుపేట ఎమ్మెల్యే డా?గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. అనంతరం సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ మాట్లాడుతూ సేవకు ప్రతిరూపమైన సెయింట్ మదర్ థెరిస్సా యుగోస్లోవియా దేశంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి భారతదేశానికి విచ్చేసి కలకత్తాలోని మురికి వాడలలో నివసిస్తున్న అనాధలను అక్కున చేర్చుకుని వారిని ఆదుకోవడమే కాకుండా కుష్ఠురోగులకు వైద్యసహాయం అందించి దేశంలో ఎన్నో అనాధ మరియు వృద్ధాశ్రమాలను స్థాపించి నిరుపేదల అభివృద్ధికి పాటుపడిన గొప్ప సేవా మూర్తి సెయింట్ మదర్ థెరిస్సా అని వారు చేసిన సేవలను గుర్తించి భారత దేశ అత్యున్నత పురస్కారమైన భారత రత్నను,నోబెల్ అవార్డును ప్రధానం చేశారని తెలిపారు. సెయింట్ మదర్ థెరిస్సాను ప్రజలంతా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో సెయింట్ మదర్ థెరిస్సా113వ జయంతిని నిర్వహించడం సంతోషదాయకమని సెయింట్ మదర్ థెరిస్సా మన దేశానికి అందించిన సేవలు మరువలేనివని తెలిపారు. సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ నుండి సెప్టెంబర్ 4వ తేదీ వరకు మదర్ థెరిస్సా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన అనంతరం సెప్టెంబర్ 5వ తేదీన సెయింట్ మదర్ థెరిస్సా వర్ధంతి కార్యక్రమం సంధర్భంగా యాచకులకు అన్నదానం,అనాధ మరియు దివ్యాంగులకు పలు సేవా కార్యక్రమాలు,గర్భిణీ స్త్రీలకు పండ్లుపంపిణీ, 10రోజులపాటు నిర్వహించతలపెట్టడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి విద్యాసంస్థల విద్యార్థినీ,విద్యార్థులు,మదర్ థెరిస్సా మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్య సిబ్బంది,పిడతల రమాదేవి,బండి వెంకటేశ్వరెడ్డి,స్వామి మాష్టర్, పాలపర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రమణ్యస్వామి దేవస్థానం ఆలయ ఆవరణంలో శివపార్వతుల కళ్యాణం




తిరుపతి జిల్లా, పాకాల మండలం, ఆగస్టు 26 (ప్రజాపాలన న్యూస్): పాకాల మండలం, ఊట్లవారిపల్లి సమీపాన ఉన్న ఆనందగిరిపై వెలిసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి దేవస్థానం ఆలయ ఆవరణంలో శనివారం శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత



శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్ల దేవస్థానం, ధర్మ ప్రచార పరిషత్ – ధర్మప్రచార మాసోత్సవాలు– 2023 లో భాగంగా తేదీ 16.08.2023 బుధవారం నుండి తేదీ 14.09.2013 గురువారం వరకు కళ్యాణ ఉత్సవమూర్తి విగ్రహాలను తీసుకుని వాడ వాడల ఆంధ్ర రాష్ట్ర ప్రజల శాంతి సౌభాగ్యాల కొరకు కళ్యాణోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సుబ్రమణ్యస్వామి దేవస్థానం ఆలయ కళ్యాణమండపంలో శ్రీకాళహస్తి నుంచి వచ్చిన కళ్యాణోత్సవం ఇన్చార్జ్ మునిరాజ, అర్చకులు: సంగమేశ్వర స్వామి, విశ్వనాథ శర్మ, చంద్రశేఖర స్వామి, మహేంద్ర, గోపి, మణి ఆధ్వర్యంలో ఆది దంపతులకు ముందుగా అర్చన, తేనె, పాలు, గంధము, కుంకుమ పుష్పలతో అభిషేకం చేసి శివ పార్వతులకు కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఇందులో భాగంగా భక్తులు శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్ల పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృప కటాక్షాలు పొందారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్య స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ మహా సముద్రం పట్టాభిరెడ్డి, ఈవో మునిశేఖర్, అర్చకులు కృష్ణమూర్తి, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, పాకాల సర్పంచ్ కస్తూరి, రమేష్, ఈశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ సురేష్ భాస్కర్ రెడ్డి మరియు భక్తాదులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సాయం.... యువతుల భవితకు మార్గం
**నిరుపేద విద్యార్థి చదువుకు ఎమ్మెల్యే 1లక్ష (100000/-) సాయం**



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :శ్రీకాళహస్తి నియోజకవర్గం, బ్రాహ్మణ పల్లిలో నివసిస్తున్న వి శివకృష్ణ నాయుడు ఉన్నత చదువుల కోసం త్వరలో అమెరికా వెళ్ళనునాడు,వారి ఆర్థిక స్తోమత అంతంతమాత్రంగానే ఉండడంతో సహాయం కొరకు ఎమ్మెల్యే గారిని ఆశ్రయించారు. ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి ఈరోజు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శివకృష్ణ నాయుడు కు ?100000/- రూపాయలను అందజేసి భవిష్యత్తులో చదువుకు ఇంకేమన్నా సహాయం కావాలన్నా నేరుగా తనకు తెలియజేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి,స్వర్ణ మూర్తి,హరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



జగ్గయ్యపేట ఆగస్టు 26 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలో బీసీ సంఘాలు, బీసీవై పార్టీ ఆధ్వర్యంలో మ దర్ థెరిస్సా జయంతి వేడుకలు నిర్వహించారు. పట్ట ణంలోని మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వే సి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె చేసిన సేవలను గురించి బీసీ సంఘం నాయకులు కృష్ణమా చారి వివరించారు. బీసీవై పార్టీ నేతలు థెరిస్సా ఖ్యా తిని కొనియాడారు. బీసీ నేత జవ్వాజి నరసింహారా వు సెంటెన్స్ వైద్యశాలలో రోగులకు పాలు పండ్లు బ్రె డ్ పంపిణీ కార్యక్రమం వారితోపాటు బీసీవై పార్టీ నే తలు చందు,రామారావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మారుతి బేకరీ హౌస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మారుతి బేకరీ హౌస్ ను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలి పారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

## రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వాసుపత్రులకు ఎన్ఎబిహెచ్ అక్రిడియేషన్

### విశాఖలో రెండు ప్రభుత్వాసుపత్రులకు అక్రిడేషన్

స్పెషల్ కరస్పాండెంట్, ప్రజాపాలన : అత్యుత్తమ పనితీరు కనపరుస్తున్న ఆస్పత్రులు గవర్నమెంట్ మెంటల్ కేర్ హాస్పిటల్ మరియు గవర్నమెంట్ హాస్పిటల్ ఫర్ చెస్ట్ డిసీజెస్ ఆస్పత్రులకు నేషనల్ అక్రిడియేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్ అక్రిడేషన్ మంజూరు చేసింది.క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లోని ఒక విభాగమే ఎన్ఎబిహెచ్. ఇది దేశంలోని ఆసుపత్రులు, హెల్త్ కేర్ సెంటర్స్, రక్తదాన కేంద్రాలు, ఆయుష్ ఆసుపత్రులు, వివిధ స్థాయిల్లో పనిచేసే హెల్త్ కేర్ యూనిట్లకు నాణ్యతా ప్రమాణాలను బట్టి గుర్తింపు ఇవ్వడానికి ఏర్పాటు చేయబడింది. సుమారు 10 చాప్టర్లు, 100 ప్రమాణాలు కలిగిన ఈ విభాగం 503 లక్ష్యాలతో పనిచేస్తుంది. ఆసుపత్రులు ఈ అక్రిడేషన్ కోసం బోర్డుకు దరఖాస్తు చేసుకుంటాయి. కేంద్రం ఇచ్చిన ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే అంశాన్ని పూర్తి స్థాయిలో పరిశీలించి, ఆసుపత్రులు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ కి అనుగుణంగా ఉన్నట్టు నిర్ధారించిన తర్వాత, వాటికి అక్రిడియేషన్ మంజూరు చేయడం జరుగుతుంది. ఈ అక్రిడియేషన్ కాలపరిమితి మూడేళ్లు.ఎన్ఎబిహెచ్ ధృవీకరణ పొందాలంటే ఆసుపత్రులు ముఖ్యంగా ఎనిమిది విభాగాల్లో నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉండాలి. ఈ ప్రమాణాలన్నింటినీకూడా విశాఖపట్నంలోని రెండు ఆస్పత్రులు అందుకున్నాయి. సర్వీస్ ప్రొవిజన్, రోగుల హక్కులు, ఇన్‌పుట్స్, సహాయక సేవలు, క్లినికల్ కేర్, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్, క్వాలిటీ మేనేజ్‌మెంట్, నాణ్యమైన ఆరోగ్య సేవల నిర్వహణ మరియు రోగి భద్రత. ఈ విభాగాల్లో సంపూర్ణమైన ప్రమాణాలు పాటిస్తున్నాయి. వీటినిపరిశీలించిన బోర్డు రెండు ఆస్పత్రులకు అక్రిడేషన్ మంజూరు చేసింది. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ స్థాయి ప్రమాణాలు.రాష్ట్రంలోని అన్ని టీచింగ్ ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, పిహెచ్సీ,, యుపిహెచ్సి, సిహెచ్ఎస్, విహెచ్సి లలో సైతం జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో చేపట్టిన నేషనల్ హెల్త్ మిషన్ సీఎం శ్రీ వైయస్.జగన్ ప్రజలకు ఆరోగ్య సేవలను అత్యుత్తమ ప్రమాణాలతో అందించాలని పలుమార్లు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించారు. ఇందుకోసం నేషనల్ హెల్త్ మిషన్ క్వాలిటీ అష్యూరెన్స్ ప్రోగ్రామ్‌ను కూడా ప్రభుత్వం ప్రారంభించింది. నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని హెల్త్ కేర్ సెంటర్లు, ఆసుపత్రుల్లో ప్రమాణాలు ఉండేలా తీర్చిదిద్దుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే 537 ఆరోగ్య కేంద్రాలు, బోధనాసుపత్రులు జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలను అందుకున్నాయి. 2023-24 సంవత్సరానికి 2,956 కేంద్రాలను ఈ పరిధిలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇదే కార్యక్రమంలో భాగంగా మరికొన్ని లక్ష్యాలున్నాయి. ప్రసవ సమయంలో సంరక్షణ నాణ్యతను మెరుగుపరచడం, ప్రసవానంతర సంరక్షణ, ప్రసవ సమయంలో సమస్యల తీవ్రతను తగ్గించడం, ప్రజారోగ్య కేంద్రానికి వచ్చే గర్భిణీలందరికీ గౌరవ ప్రదమైన ప్రసూతి సంరక్షణ అందించడం ఇందులో మరొక ప్రధానమైన అంశం. ప్రసూతి మరణాల రేటును పూర్తిస్థాయిలో తగ్గించడమే లక్ష్యంగా ఎన్ క్యూ ఏ ఎస్ పనిచేస్తుంది. 2022-23 సంవత్సరంలో దేశవ్యాప్తంగా ధృవీకరించబడిన జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాలు సాధించిన ఆరోగ్యం కేంద్రాలు 2041 అయితే, ఇందులో 452 ఆరోగ్యకేంద్రాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ఈ విషయంలో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. దేశ వ్యాప్తంగా జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు సాధించిన ఆరోగ్యకేంద్రాల్లో 18% ఏపీలోనే ఉన్నాయి.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గడచిన మూడున్నర నెలల్లోనే 170 ఆరోగ్యంకేంద్రాలను జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల ధృవీకరణకోసం పంపడం జరిగింది.

# టీడీపీని విమర్శించే స్థాయి వైసిపి నాయకులకు లేదు



గోనెగండ్ల ప్రజాపాలన ప్రతినిధి : సాక్షి పత్రికలో వచ్చిన "టీడీపీ నుంచి టీడీపీ లోకి" కథనం మీద తిప్పనూర్ గ్రామ టీడీపీ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ గత నాలుగున్నర సం,, మన గ్రామంలో ఏ ఒక్క అభివృద్ధి పనైనా జరిగిందా?కనీసం ఇటుకైన వేశారా? రోడ్లు పరిస్థితి ఏంటి ? నీటి పరిస్థితి ఏంటి?కనీసం లైట్లు వేసిన చరిత్ర ఉందా..? అలాంటి మీరు లిటీడీపీని, బి వి జయనాగేశ్వర రెడ్డి గారిని విమర్శించే స్థాయి మీకు లేదు,గ్రామంలో అభివృద్ధి చేయాలంటే టీడీపీ తోనే సాధ్యం అని నమ్మి టీడీపీ లోకి చేరితే విమర్శిస్తారా? వారు టీడీపీ యువగళం పాదయాత్రలో నడిస్తే టీడీపీ వాళ్ళు అయితారా, పోనీ వాళ్ళు పాదయాత్రలో నడిచారు అని అన్నారు మరీ మీరూ చూశారా,చూస్తే మీరూ లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న వారే అవుతారు కదా,మీ దగ్గర ఉండి మీ డ్రామాలు చూళ్ళేక టీడీపీకి వస్తే మీకూ తీరని బాధ ఉన్నట్టుందే,వాళ్లంతా మీ అనుచరులు కాదా? వైసిపి లో ఉన్నవాళ్లు కాదా? ఆధారాలు చూపించాలా? ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తుంది వైసిపి నాయకులు కాదా అని ప్రశ్నించారు. లిఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అద్యక్షుడు రంగస్వామినాయుడు మాట్లాడుతూ నిన్న డా. బి వి జయనాగేశ్వరరెడ్డి సమక్షంలో వైసిపి నుంచి టీడీపీ లోకి చేరిన విషయం తెలిసిందే.కానీ సాక్షి పత్రికలో మాత్రం టీడీపీ నుంచే టీడీపీలోకే అని రాయడం హేయమైన చర్య వాళ్ళు టీడీపీ వాళ్ళే అని ఈ వైసిపి నాయకులు నిరూపించాలని డిమాండ్ చేస్తున్నాను.ఇలాంటి రాజకీయాలకు టీడీపీ పై ఎలాంటి ప్రభావం పడదు.మళ్ళీ బీవీ జయనాగేశ్వర రెడ్డి గెలిస్తే గ్రామాలూ సస్యశ్యామలం అయి అభివృద్ధి బాట పడుతుందని భావించి యువకులు టీడీపీ లో చేరితే ఎక్కడ లేని దుఃఖం వైసీపీ నాయకులకు వచ్చిందని అన్నారు.నిజంగా మీకూ దైర్యం ఉంటే సర్పంచ్,ఎంపీటీసీ,గ్రామ వైసీపీ లీడర్లు మీ గ్రామం అభివృద్ధి లో మీ పాత్ర ఏంటి గత ప్రభుత్వం హయాంలో కన్నా ఇప్పుడు గ్రామ అభివృద్ధి జరిగింది అని ప్రజలతో మాట్లాడించే సత్తా మీకూ వుందా?ముందు ప్రజలు మమ్మల్ని అనుకునేది కాదు మీరూ అధికారంలో ఉన్నారు మిమ్మల్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు తెలుసుకోండి.ముందు గ్రామంలో త్రాగునీరు, బీసీ కాలనీలో సీసీ రోడ్లు లేక ఇబ్బంది పడే ప్రజలకు మేలు చేయండి చాలు,మీ తాటాకు చప్పుళ్లకు టీడీపీ నాయకులం ఆదరం బెదారం.గ్రామ అభివృద్ధి మీ హయాంలో జరిగిందా లేక మా ప్రభుత్వ హయాంలో జరిగిందా బహిరంగ చర్చకు సిద్ధమా అని అన్నారు.రాబోయే ఎన్నికల్లో మీరు చేసే అభివృద్ధి ఏమో కానీ మిమ్మల్ని మూలకు కూర్చోపెట్టెందుకు ప్రజలు సిద్ధంగా వున్నారనీ అన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తిరిగి పుట్టపర్తి గడ్డపై తెలుగుదేశం జెండా ఎగరాలి



శ్రీ సత్యసాయి జిల్లా, ప్రజా పాలన ప్రతినిధి: పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రం మీర్జాపురం పంచాయతీ నందు మహాశక్తి ఇంటింటా కార్యక్రమాన్ని మొదలుపెట్టి మన భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ అనే కార్యక్రమం ద్వారా మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ప్రారంభించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారంలో భాగంగా సోమవారం రోజున లితెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులులి కొత్తచెరువు మండలం కేంద్రం మీర్జాపురం పంచాయతీ నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారంటీలో గల పథకాల కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేసి తెలుగుదేశంపార్టీని ఆశీర్వదించవలసిందిగా అభ్యర్థించారు .రాష్ట్రంలో అసమర్థ అవినీతి ప్రభుత్వం నడుస్తోందని లిచంద్రబాబునాయుడులి అమరావతి రైతుల ద్వారా 34 వేల ఎకరాలు సేకరిస్తే వైసిపి ప్రభుత్వం అందులో ఒక్క ఎకరాన్ని కూడా అభివృద్ధి చేయలేక చేతులు ఎత్తేసిందని తీవ్రస్థాయిలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లిచంద్రబాబు నాయుడులి పోలవరం ప్రాజెక్టును 79? శాతం పూర్తి చేస్తే వైసిపి ప్రభుత్వం వచ్చిన ఈ నాలుగు సంవత్సరాలలో కనీసం ఐదు శాతం కూడా పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం రాష్ట్రంలో ఉండడం శోచనీయమని వైసీపీ ప్రభుత్వ తీరును ఖండించారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు నాయకత్వం ఎంతో అవసరమని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. అదేవిధంగా పుట్టపర్తి అభివృద్ధి పూర్తి స్థాయిలో కుంటుపడిందని తిరిగి శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళ్లాలంటే ఇక్కడ ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరి తీరాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల్ కన్వీనర్ శ్రీనివాసులు,గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి,శేఖర్, అంజన్రెడ్డి,కిష్టప్ప,శ్రీరాములు,పతి,మనోహర్,ఓబులేసు,రఘు,నరసింహులు,ప్రతాప్ రెడ్డి,శివయ్య,రవి,తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ్,పార్లమెంట్ కార్యదర్శి మాధవి,మండల మహిళా అధ్యక్షురాలు రాధమ్మ,ఎనుములపల్లి కౌన్సిలర్ చెన్న కృష్ణమ్మ,ఒడిసి మహిళ నాయకురాలు మస్తానమ్మ తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బాబు సీఎం కావాలి: టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం తాతయ్య



జగ్గయ్యపేట ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్రం లో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని టి డి పి జాతీయ కోశాధికారి,నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ శ్రీ శ్రీరాం రా జగోపాల్ (తాతయ్య) అన్నారు.జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు శ ని వారం నాడు జగ్గయ్యపేట పట్టణంలోని 9వ వార్డు చింతల తోపు నందు పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు,9వ వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక తె.దే.పా నేత లతో కలిసి పాల్గొని ఇంటింటికి ప్రచారం చేపట్టి చంద్ర బాబు నాయుడుమేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు పథ కాల గురించి తెలిపి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఆరు నెలల పాటు ప్రత్యర్థులకు తగిన గుణపాఠం చెబుదాంమ ని,ఎవరైతే అక్రమ కేసులతో దౌర్జన్యాలతో వేధించారో వారందరినీ గుర్తుంచుకోండి మరి తగిన శాస్తి చేస్తారు ,రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా 160 స్థానా ల్లో తెలుగుదేశం పార్టీ గెలవడం ఖాయం అని,ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడం ఖాయం అని,రాష్ట్రంలో వైకాపా పాలనలో పరిశ్రమలన్నీ ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని, సం పద సృష్టించడం చేసిన చంద్రబాబు నాయుడు మ ళ్లీ వస్తేనే రాష్ట్రానికి న్యాయంజరుగుతుందని ,రా ష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలవకపోతే చంద్రబాబు నాయుడకి నష్టం లేదని,నష్టపోయేది మాత్రం ప్రజలే. పిల్లలభవిష్యత్తుఅంధకారంఅవుతుందని,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటం ఈ రాష్ట్రానికి చా రిత్రక అవసరం అని,ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన దోపిడి రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేసిందని,ఏమా త్రం ఏమరపాటు ఉండకుండా కష్టపడి పని చేయా లని,వైకాపాకు ఓటేసిన వారి సైతం ఈ జగన్ రెడ్డి ఎ ప్పుడు ఓడిపోతాడు అని ఎదురు చూస్తున్నా రని, చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోలో ఇం టింటికి తీసుకెళ్లాలని,దీనివల్ల సునాయాసంగా విజ యం సాధించగలుగుతామని తాతయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంక టేశ్వర్లు,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధా కృష్ణ,9వ వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు,తెదేపా నాయకులు వెదులాపురి సైదేశ్వర్ రావు,యామర్తి బోస్ ,తాళ్లూరి సోమయ్య,కిరణ్,విజయ్,సతీష్,బిన్ను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సమస్యలను పరిష్కరించండి: సిపిఐ



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : భారత కమ్యూనిస్ట్ పార్టీ సి పి ఐ ఆధ్వర్యంలో ఈరోజు ఎమ్మిగనూరు తాసిల్దార్ గారికి ఎమ్మిగనూరు మండల పరిధిలోని గ్రామాలలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చిన్నన్న సహాయ కార్యదర్శి రాజీవ్ ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలం పరిధిలోని గ్రామాలలో దుర్భరమైన పరిస్థితి నెలపొందని సిసి రోడ్లు పూర్తిగా పాడైపోయాయని పారిశుద్ధ్యం లోపించిందని తాగునీటి సమస్య ఉందని అల్వల SS ట్యాంక్ తాగునీరు డైరెక్ట్ గా గ్రామాల్లో వదులుతున్నారని దానివలన గ్రామంలో చాలా మంది అనారోగ్యానికి గురవుతున్నారని అల్వాల %౦౦% బ్యాంకు నుండి నీటిని శుద్ధి చేసి వదలాలని వారు డిమాండ్ చేశారు గ్రామాలలో చాలా సమస్యల పైన యమ్ పి డి ఓ కి వినతులు ఇచ్చినా కూడా ఎటువంటి ప్రయోజనం లేదని ఆమె కుర్చీకే పరిమితమై ఉన్నారని వారు అన్నారు ఈ సరైన పద్ధతి కాదని గ్రామంలో సమస్యలను పరిష్కరించలని వారన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 25 రోజులుగా కొనసాగుతున్న రాజన్న ఉచిత భోజన కార్యక్రమం



జగ్గయ్యపేట ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధి:పట్ట ణంలోనియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయం నందు రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సా మినేని ఉదయభాను ఆధ్వర్యంలో నిరంతరం జరిగే రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి గాయత్రి బ్రాహ్మ ణ సంఘం ప్రధాన కార్యదర్శి మాడపాటి కిషోర్ కు మారుడి పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాదాన్ని ఏ ర్పాటు చేశారు.నియోజకవర్గం నుండి పలు పనుల ని మిత్తం పట్టణానికి వచ్చిన విద్యార్థులు,ఉద్యోగులు, వ్యాపారస్తులు,వివిధ వృత్తులకు చెందినవారు పట్ట ణానికి చెందిన నిరుపేదలు,అనాథ వృద్ధులు,నిరా శ్ర యులు 758 మంది ఈరోజు రాజన్న ఉచిత భోజనం చేశారు.

## ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానును మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ ఎమ్మెల్సీ పల్లా రాజే శ్వర్ రెడ్డి



జగ్గయ్యపేట ఆగస్టు 26 ప్రజా పాలన ప్రతినిధి:తె లం గాణ రాష్ట్ర రైతుబంధు సమితి చైర్మన్ మరియు ఎ మ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వవిప్, శాసనస భ్యులు సామినేని ఉ దయభానుకి తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమితులైన సందర్భంగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తె లియజేశారు.

## వేగంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : అతి వేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు హెచ్చరించారు. బీఆర్టీఎస్ రోడ్డులోని కేంద్రీయ విద్యాలయం వద్ద శనివారం ఓ కారు అదుపు తప్పి ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఢీకొట్టింది. సమాచారం అందిన వెంటనే ఘటన స్థలాన్ని ఎమ్మెల్యే మల్లాది విష్ణు పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు, క్షతగాత్రుల వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మితిమీరిన వేగంగా వాహనాలు నడిపే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా మల్లాది విష్ణు తెలిపారు. పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రధాన రహదారుల్లో బ్లాక్ స్పాట్స్ (యాక్సిడెంట్స్ జోన్స్) గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా పోలీసులు, ట్రాఫిక్ విభాగానికి సూచించారు. ముఖ్యంగా బీఆర్టీఎస్ రహదారిలో మూడు ప్రధాన పాఠశాలలు ఉన్న నేపథ్యంలో నిత్యం వందలాది మంది సంచరిస్తూ ఉంటారని ఈ ప్రాంతంలో వాహనాల వేగాన్ని నియంత్రించడానికి రోడ్లపై బారీ కేడ్లు, వేగ నియంత్రికలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలలన్నారు. అలాగే పాఠశాలలు ప్రారంభమయ్యే సమయం, విడిచిపెట్టే సమయాలలో తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా పోలీసులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట ట్రాఫిక్ సీఐ టి.వి.రమణ, ఎస్సై వెంకటరావు, డివిజన్ నాయకులు ఉన్నారు.

# కోట్లను విమర్శించే స్థాయి బి. వై.రామయ్యకు లేదు

## కర్నూలు జిల్లా అభివృద్ధి "కోట్ల"కుటుంబంతోనే సాధ్యం

## కొండారెడ్డి బురుజు దగ్గర చర్చకు సిద్ధమా!

## రామయ్య కు సవాల్ విసిరిన టిడిపి నేతలు



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ని విమర్శించే స్థాయి, అర్హత కర్నూలు నగర మేయర్, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు బి వై రామయ్యకు లేదని, కర్నూలు జిల్లాను అభివృద్ధి ఎవరు చేశారో కొండారెడ్డి బురుజు దగ్గర చర్చించడానికి సిద్ధమా! అంటూ.. టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆం.ప్ర.రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ మచాని శివ కుమార్ లు సవాల్ విసిరారు. శనివారం స్థానిక కోట్ల క్యాంపు కార్యాలయము నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో టిడిపి నేతలు మాట్లాడుతూ... కర్నూలు జిల్లా అభివృద్ధికి ఆద్యులు కోట్ల కుటుంబమేనని వాస్తవాలు తెలిసి కేవలం జగన్ మెప్పు కోసమే బి.వై.రామయ్య కోట్ల పై అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి దగ్గర రాజకీయ ఓనామాలు నేర్చుకుని నేడు తిన్నింటి వాసాలు లెక్క పెట్టే విధంగా మాట్లాడడం సరికాదని మండి పడ్డారు. వైయస్సార్సీపి పార్టీలోనే నీకు దిక్కు లేదు, కర్నూలు నగరం అభివృద్ధి పనులలో పర్సంటేజీల కోసం మీ పార్టీ నేతలే నిన్ను దేహశుద్ధి చేసింది మరిచిపోయారా! అని ఆరోపించారు. కర్నూలు జిల్లాలో శాశ్వత పనులకు శ్రీకారం చుట్టింది కోట్ల కుటుంబమేనని ఎల్.ఎల్.సి. ఆధునికరణ,రైల్వే ఆధునికరణ, కర్నూల్ సిటీ అభివృద్ధికి,పల్లె,పల్లెకు త్రాగునీరు,సాగునీరు, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి నిధులు కేటాయింపు వంటి పనులు ఎవరు చేశారో నీకు తెలియదా రామయ్యా! అని ప్రశ్నించారు. కర్నూలు జిల్లాలో నీళ్లు తీసుకురావాలన్నా, నిధులు కేటాయించాలన్న, నియామకాలు చేపట్టాలన్న కోట్ల కుటుంబానికే సాధ్యమన్నారు. మీ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారే తప్ప అభివృద్ధి చేసింది శూన్యమ న్నారు. మీరు పదవుల కోసం పార్టీలు మారారు. మా నాయకుడు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి వేదవతి,గుండ్రేవుల,ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం, అండర్ గ్రౌండ్ పైపులైన్ పెండింగ్ ప్రాజెక్టుల కోసం రాజకీయ మార్పు కోరారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మీకు, మీ ఎమ్మెల్యేలకు, మంత్రులకు దమ్ము ధైర్యం ఉంటే పెండింగ్ ప్రాజెక్టుల పనులను ప్రారంభించేలా ముఖ్యమంత్రి జగన్ పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. పదే పదే "కోట్ల"పై బురదజల్లే వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బి.వై. రామయ్య ను హెచ్చరించారు. ఈ సమావేశంలో... ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కే.ఎం.డి.అబ్దుల్ జబ్బార్, ఎమ్మిగనూరు మండలం నాయకులు మాసుమాను దొడ్డి శ్రీనివాసులు, మల్కాపురం పురుషోత్తం రెడ్డి, పార్లపల్లి లక్ష్మన్న, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కంపాడు చిన్న రంగన్న, మైనార్టీ నాయకులు గోరా భాష, మహబూబ్ బాషా, ఆఫ్గాన్ వలిభాషలు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న చంద్రబాబును అరెస్ట్ చేయాలి



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వెంటనే అరెస్ట్ చేయాలని ఏర్పేడు మండలం సోషల్ మీడియా కన్వీనర్ కేశవులు రెడ్డి పోలీసులను కోరారు. శనివారం ఏర్పేడు పోలీస్ స్టేషన్ చేరుకున్న. ఏర్పేడు సోషల్ మీడియా ఇన్చార్జి కేశవులు రెడ్డి వైకాపా ఏర్పేడు మండల అధ్యక్షుడు గున్నేరు కిషోర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏర్పేడు సోషల్ మీడియా కన్వీనర్ కేశవులు రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ టిడిపి పార్టీ అధ్యక్షుడు అచ్చం నాయుడు పై కేసులు నమోదు చేయాలని ఏర్పేడు పోలీసులను కోరారు. గతంలో పుంగనూరు,శ్రీకాళహస్తి తాజా గా మాచర్ల లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి రాష్ట్రంలో శాంతి భద్రతల ను విఘాతం కలిగిస్తున్నారని వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షుడు గున్నేరు కిషోర్ రెడ్డి,మండల కో కన్వీనర్లు, వెంకటగిరి హరి, కో ఆప్షన్ నెంబర్ బత్తి శెట్టి , మండలం మహిళా అధ్యక్షురాలు మంచు సురేఖ, సర్పంచ్ ముని రామయ్య, రావిళ్ళ హేమంత్ నాయుడు, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, మండల అధికార ప్రతినిధి ముని కృష్ణారెడ్డి, మండల సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి,కె.దామోదర్ రెడ్డి, డి రమేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థల్లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ లెక్చరర్స్, టీచర్స్ ను పర్మినెంట్ చేయాలి: ఆర్ యు యస్ ప్



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : ఆదోని పట్టణ లో ఆర్స్ కళాశాల యందు ఆర్ యు యస్ ప్ నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆర్ యు యస్ ప్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలు కాంట్రాక్ట్ లెక్చరర్లు టీచర్స్ ప్రభుత్వాన్ని నమ్ముకొని పనిచేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వారిని పట్టించుకోవడం లేదు. దేశం బాగుండాలంటే గురువులు బాగుండాలి. విద్యార్థులకు పాఠాలు చెప్పే గురువులకే ఈ రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపిస్తుంది. చాలీచాలని జీతాలతో టీచర్స్ అయితే నేమి లెక్చరర్స్ అయితే నేమి కళాశాలలో, స్కూల్సోపనిచేస్తున్నారు. విద్యార్థుల దశ మారాలంటే అలాగే విద్యార్థి జీవితాలు బాగుపడాలన్న చదువు చెప్పే గురువులు బాగుండాలి. ఉపాధ్యాలు కుటుంబాల్లో కూడా ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి ప్రభుత్వాము . ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పోస్టు పర్మినెంట్ చెయ్యాలి , ప్రభుత్వము ఇకనైనా మేల్కొని కాంట్రాక్ట్ ఉపాధ్యాయులును ప్రధానోపాధ్యాయులను పర్మెంట్ చేయాలని రాయలసీమ ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆర్ యు యస్ ప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కారిక్రములో నాయకులు రవి, మునిస్వామి ,హెమంథ్, రాకేష్, వంశీ ,రాఘవేంద్ర , వికాస్ మోజేష్ పాల్గొనడం జరిగింది.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడాలి



పల్నాడు జిల్లా .సత్తెనపల్లి .ఆగస్టు 26 (ప్రజాపాలన ప్రతినిధి.) :భవన నిర్మాణ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్షాన్ని విడనాడి వారి సంక్షేమానికి పాటుపడాలని లిజై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్లి డిమాండ్. లిశనివారం మధ్యహ్నంలి పల్నాడు జిల్లా లిసత్తెనపల్లిలి లిజై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ)లి కార్యాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక చట్టాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తిలోదకాలు ఇస్తూ వారి సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని పేర్కొన్నారు. చట్ట ప్రకారంగా వీరి సంక్షేమానికి అందాల్సిన నిధులను జీవో నెంబర్ 1214 ద్వార నిలుదల చేసి దారిమళ్లిస్తున్నరని ఆయన ఆరోపించారు. ఈ జీవో వలన ఒక్క పల్నాడు జిల్లా లో కార్మికులకు రావాల్సిన సుమారు ఆరేడు కోట్లు రూపాయలు నిలిచిపోయాయని తెలిపారు. కార్మికులు పోరాడి తెచ్చుకున్న చట్టాలను ఈ విధంగా ప్రభుత్వాలు నిర్వీర్యం చేయటం ఎంటనీ ఆయన ప్రశ్నించారు. కార్మికులపై ఎన్నో కుటుంబాలు ఆధారపడి జీవిస్తుంటారని ఈ ప్రభుత్వం వారి జీవితాలతో ఆటలు ఆడుతోందని దుయ్యబట్టారు. కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికై తమ వంతుగా లిజై భీమ్ భారత్ పార్టీలి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయాన హామీ ఇచ్చారు. కార్మికుల సంక్షేమానికి వ్యతిరేకంగా ఇచ్చిన ఆ జీవోను ప్రభుత్వం వెంటనే ఉపసంహ రించుకొవాలనిఆయన సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాంతగి సుధాకర్ రావు, మహంకాళి వెంకట్రావ్, జడ కమల్ కుమార్, మాలపాటి దేవరాజ్, కొరబండి రాబర్ట్, దాసరి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అయ్యప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎం గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ గుడ్లురుమల్లికార్జున నాయుడు జన్మదిన వేడుకకుముఖ్య అతిథిగా హాజరైన పవిత్రా రెడ్డీ




ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :శ్రీకాళహస్తిలోని ఎంజిఎం ఆసుపత్రి నందు ఎంజిఎం ఆసుపత్రి చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని మరియు ఎంజీఎం హాస్పిటల్ హెల్త్ కార్డు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు గారు పాల్గొని ముందుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు, అనంతరం శ్రీపవిత్ర రెడ్డి గారు మరియు హాస్పిటల్ చైర్మన్ మల్లికార్జున్ నాయుడు గారు సంయుక్తంగా ఎంజీఎం హాస్పిటల్ హెల్త్ కార్డును ఆవిష్కరించారు.శ్రీపవిత్ర రెడ్డి గారు మాట్లాడుతూ.. ఎంజీఎం హాస్పిటల్ అధినేత మల్లికార్జున నాయుడు గారి పుట్టినరోజు సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం ఇవ్వడానికి వచ్చిన రక్తదాతలను అభినందించారు. రక్తదానం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు, మరియు ఎంజీఎం హాస్పిటల్ నూతనంగా ఆవిష్కరించిన ఎంజీఎం హాస్పిటల్ హెల్త్ కార్డును ప్రతి ఒక్కరు నమోదు చేసుకుని భవిష్యత్తులో హాస్పిటల్ అందజేస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధరం,ఎంజీఎం హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లేని లోటును తీర్చుతున్న... బొల్లినేని జగన్నాథం నాయుడు



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :ఆనాడు అన్నదాత చంద్రన్న... ఈనాడు బొల్లినేనిరోజురోజుకీ అన్నదాన కార్యక్రమానికి పెరుగుతున్న విశేష స్పందనఅన్నదాన కార్యక్రమం వద్ద రోజురోజుకు పెరుగుతున్న జనాలు.

## ఘనంగా మాతృమూర్తి మదర్ థెరిస్సా జన్మదిన వేడుకలు



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జడ రవి మాదిగ ఆధ్వర్యంలో నేడు ఎమ్మిగనూరు టౌన్ మల్లెల గార్డెన్ ఆవరణంలో మాతృమూర్తి మదర్ తెరిసా విగ్రహం వెలసిన నేడు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా పూలమాల వేసి,విశ్వ జనానికి జయంతి నివాళులు తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మల్లెల గ్రూప్ అధినేత, అంబేద్కర్ అవార్డు గ్రహీత డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు , జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ విచ్చేసి ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. సేవకు మారుపేరు నిస్సహాయులకు,పేద ప్రజలకు ఆత్మబంధువు, భారతరత్న,నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మాతృమూర్తి మదర్ తెరిసా ఇంతటి సహాయ త్యాగాన్ని చేసి ప్రపంచానికే సేవలకు ఆదర్శంగా నిలవడం జరిగింది. అమ్మ సేవలను రాబోయే రోజుల్లోనూ మరింత ముందుకు తీసుకెళ్తామని కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ, న్యూ లైఫ్ సొసైటీ అధ్యక్షులు సామెల్, విద్యార్థి సంఘ నాయకుల అజిత్, సుధీర్, సతీష్, గుడికల్ స్వామి దాసు, నాగరాజులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




మంగళగిరి ఆగస్టు 26 ప్రజాపాలన ప్రతినిధిమంగళగి రి జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రివర్యులు, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్య క్షతన జరిగిన బాబు ష్యూరిటీ– భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో తెదేపా నేతల బృందంతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు

## మంగళగిరిలో జరిగే జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పాల్గొనాలి: గొంప శివకుమార్ యాదవ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో బి సి వై పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకులు గొంప శివకుమార్ యాదవ్ 38వ పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించి,భారీ కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకులు నైదాన రఘు,సారిపల్లి రమేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ముందు వరుసలో ఉండే సేవా గుణం కలిగిన మహోన్నత వ్యక్తి శివకుమార్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా లింగంపర్తి,పెదశంకర్లపూడి ఉన్నత పాఠశాల్లో విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేశామని తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేసిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలియచేసి మీడియాతో మాట్లాడుతూ భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 మరియు 3 తేదీల్లో మంగళగిరిలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాని ప్రతి నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసికోవాలని పిలుపునిచ్చారు. ఈ జాబ్ మేళాలో సుమారు 500కి పైగా కంపెనీలు పాల్గొని 50వేలకి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలియచేసారు. ఉద్యోగ దరఖాస్తు ఆన్లైన్ లో కానీ లేదా నేరుగా మంగళగిరిలో కానీ నమోదు చేసికొని ఉద్యోగం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుండల శ్రీను,ఊరికుట్టి శివ,నాగళ్ల శివ,సానబోయిన కుశరాజు,సానబోయిన ఆదిబాబు,నాగళ్ల కుశరాజు తదితరులు పాల్గొన్నారు

## వేలంకలో అంగరంగ వైభవంగా శ్రీ ముంగర్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు



కిర్లంపూడి ప్రజాపాలన ప్రతినిధి.కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ ముంగర్లమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవములు ఆలయ కమిటీ,గ్రామ పెద్దలు,గ్రామ యువత ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి.శ్రీ ముంగర్లమ్మ తల్లి అమ్మవారిని గ్రామ పుర వీధుల గుండా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో,తీన్మార్ డాన్సులతో,వివిధ రకాల విచిత్ర వేషాధారణలతో ఊరేగించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామ ప్రజలు సహకరించి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈరోజు అమ్మవారి ఊరేగింపు అనంతరం రేపు అనగా ఆదివారం అమ్మవారి పండుగలు జరుపుకుంటామని గ్రామ పెద్దలు తెలిపారు.28 వ తేదీ అనగా సోమవారం గ్రామ పెద్దలు,ప్రజలు సహకారంతో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.శ్రీ ముంగర్లమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉన్నామని,ప్రతి ఏటా అమ్మవారి దయతో కన్నుల పండుగగా జాతర జరుపుకుంటామని తెలిపారు.

# 'స్కంద' ట్రైలర్ రిలీజ్ టైం ఫిక్స్




యువ నటుడు రామ్ పోతినేని హీరోగా శ్రీలీల హీరోయిన్ గా తెరకెక్కుతున్న లేటెస్ట్ యాక్షన్ మాస్ మూవీ స్కంద. ఈ మూవీకి థమన్ సంగీతం అందిస్తుండగా మాస్ సినిమాల దర్శకడు బోయపాటి శ్రీను దీనిని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మూవీ పాన్ ఇండియన్ మూవీ నుండి ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ గ్లింప్స్ టీజర్, సాంగ్స్ అందరినీ ఆకట్టుకుని మూవీ పై మంచి అంచనాలు ఏర్పరిచాయి. ఇక నేడు ఈమూవీ యొక్క థియేట్రికల్ ట్రైలర్ ని సాయంత్రం 6 గం. ల నుండి హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరుగనున్న ఈవెంట్ లో భాగంగా చీఫ్ గెస్ట్ నందమూరి బాలకృష్ణ విడుదల చేయనున్నారు. అయితే మ్యాటర్ ఏమిటంటే, స్కంద ట్రైలర్ ని సరిగ్గా రాత్రి 9 గం. 9 ని. లకు యూట్యూబ్ లో రిలీజ్ చేయనున్నట్లు కొద్దిసేపటి క్రితం మేకర్స్ ప్రకటించారు. కాగా ఈ మూవీ అన్ని కార్యక్రమాలు ముగించుకుని సెప్టెంబర్ 15న పలు భాషల ప్రేక్షకాభిమానుల ముందుకి రానుంది.

# "సలార్" ట్రైలర్ పై అవైటెడ్ అప్డేట్ పై సాలిడ్ బజ్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా శృతి హాసన్ హీరోయిన్ గా సెన్సేషనల్ మాస్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం "సలార్" కోసం అందరికీ తెలిసిందే. మరి పాన్ ఇండియా లెవెల్లో ఈ చిత్రంపై ఇప్పుడు నెక్స్ట్ లెవెల్ హైప్ ఉండగా ఆల్రెడీ సినిమా రిలీజ్ పనులు స్టార్ట్ అయ్యాయి. థియేటర్స్ కేటాయింపు బిజినెస్ లు అన్నీ ఓ కొలిక్కి ఇప్పుడు వస్తుండగా ఇక అంతా సలార్ బిగ్గెస్ట్ ట్రీట్ థియేట్రికల్ ట్రైలర్ కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ మాసివ్ ట్రైలర్ కట్ పై లేటెస్ట్ గా చిత్ర నిర్మాణ సంస్థ కూడా అతి త్వరలోనే రిలీజ్ చేస్తున్నాం అంటూ యూట్యూబ్ లో పెట్టిన షార్ట్ రీల్ ఓ రేంజ్ లో వైరల్ గా దీనితో అయితే ఈ కొన్ని రోజుల్లోనే ఈ భారీ చిత్రం ట్రైలర్ పై ఓ క్లారిటీ వచ్చేస్తుంది అని చెప్పవచ్చు, బహుశా ఈ ఆగస్ట్ 28కి అలా ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మరి ఈ మాసివ్ యాక్షన్ ఫీస్ట్ ని విట్నెస్ చెయ్యాలని చాలా మంది ఎగ్జైటింగ్ గా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు మేకర్స్ కూడా డేట్ ని అనౌన్స్ చేయనున్నారు.

# రూమర్స్ కి చెక్ పెట్టిన చరణ్ దంపతులు..!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జాతీయంగా సత్తా చాటారు. ఆయనకు జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు వరించింది. పుష్ప సినిమాలోని ఆయన నటనకు గాను అందరూ ఫిదా అయిపోయారు. ఫలితంగా ఏకంగా జాతీయ అవార్డు దక్కింది. ఇప్పటి వరకు టాలీవుడ్ సినిమాలకు జాతీయ అవార్డులు వచ్చాయి. కానీ, ఉత్తమ నటుడిగా అవార్డు మొదట వచ్చింది మాత్రం అల్లు అర్జున్ కే కావడం విశేషం. దీంతో, ఆయనపై ప్రశంసల వర్షం కురుస్తోంది. బన్నీకి అభినందనలు తెలపడానికి అందరూ ఆయన ఇంటికి చేరుకుంటున్నారు. అయితే, అందరూ శుభాకాంక్షలు తెలిపారు. కానీ, రామ్ చరణ్ ఎందుకు చెప్పలేదు అని చాలా మంది అనుకున్నారు. ఎప్పటి నుంచో అల్లు అర్జున్, రామ్ చరణ్ ల మధ్య కోల్డ్ వార్ నడుస్తోందని, అందుకే ఇప్పుడు కూడా విషెస్ చెప్పలేదు అంటూ చాలా మంది నెటిజన్లు కామెంట్స్ చేశారు. చరణ్ ఒక రోజు ఆలస్యంగా విషెస్ చెప్పడం ఈ రూమర్స్ రావడానికి కారణం అయ్యాయి అయితే, ఆ రూమర్ కి చెక్ పడింది. తాజాగా చరణ్, ఉపాసనలు ఓ స్పెషల్ గిఫ్ట్ తో అల్లు అర్జున్ కి అభినందనలు తెలియజేశారు. ఓ అందమైన పూల బొకే, దాని మీద స్పెషల్ నోట్ కూడా రాశారు. ఆ స్పెషల్ నోట్ ఉపాసన రాయడం విశేషం. 'డియర్ బన్నీ కంగ్రాంట్స్, నిన్ను చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. ఇలాంటివి ఇంకా ఎన్నో నిన్ను వరిస్తాయి. అందుకు నీకు అర్హత ఉంది' అంటూ ఆ నోట్ లో పేర్కొన్నారు. కాగా, ఈ కామెంట్స్, ఆ బొకే చూసి బన్నీ కొంచెం ఎమోషనల్ అయినట్లు సమాచారం. థాంక్యూ సోమచ్, టచ్ చేశారు అంటూ బన్నీ రిప్లై ఇచ్చారు. ఆ బొకే ఫోటోని అల్లు అర్జున్ తన ఇన్స్టాగ్రామ్ స్టోరీలో పోస్టు చేయడం విశేషం. ఈ ఒక్క పోస్ట్ తో వారి మధ్య ఎలాంటి కోల్డ్ వార్ లేనట్లే అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఎంత ఫ్యాన్స్ ఈ విషయంలో సర్ది చెప్పుకున్నా, ఎక్కడో తేడా కొడుతుండడం విశేషం. ఎందుకంటే, ఎన్టీఆర్ విష్ చేసినప్పుడు జెన్యూన్ విషెస్ కి థాంక్యూ బావ అంటూ రిప్లై ఇచ్చి, చరణ్ కి కేవలం థాంక్యూ అని పెట్టడం మెగా ఫ్యాన్స్ ని గందరగోళానికి గురి చేసింది. ఇక, తమ కజిన్స్ అందరిలో సాయిధరమ్ తేజ్ మంచి కజిన్ అంటూ చెప్పడంతో ఈ రూమర్స్ మొదలయ్యాయి. అంతేకాకుండా తాను కట్టే కాలే వరకు చిరు అభిమానిని అంటూనే చరణ్ ని దూరం పెడుతున్నాడనే కామెంట్స్ వినవడుతున్నాయి. మరి చూడాలి..దీనిపై బన్నీ ఎలాంటి క్లారిటీ ఇస్తారో.

# కశ్మీర్ ఫైల్స్.. సమైక్యతపై ముదురుతున్న వివాదం..



ది కశ్మీర్ ఫైల్స్' సినిమా విడుదలైన మొదలు నుంచి ఎన్నో విమర్శలు ఎదుర్కొంటూనే ఉంది. సోషల్‌మీడియా' టెలివిజన్ మీడియాలో ఎప్పుడూ హాట్‌టాపిక్‌గానే నిలుస్తూనే ఉంది. ఇప్పుడు మరోసారి చర్చనీయాంశమైంది. అందుకు కారణం.. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ అవార్డుల్లో ఈ చిత్రం రెండు అవార్డులను అందుకోవడమే. జాతీయ సమగ్రతా చిత్రంగా ఈ సినిమా ఎంపికవ్వగా.. అలాగే చిత్రంలో నటించిన పల్లవి జోషికి ఉత్తమ సహాయ నటిగా జాతీయ అవార్డు వరించింది. అయితే ఇప్పుడీ సినిమాకు జాతీయ సమగ్రతా చిత్రంగా అవార్డు ఇవ్వడంపై పెద్ద చర్చ సాగుతోంది. ఈ వివాదం చూస్తుంటే మరింత ముదిరే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఒక అజెండాతో తీసిన ఇలాంటి చిత్రానికి సమగ్రతా చిత్రంగా అని చెప్పే అర్హత లేదని తమిళనాడు సీఎం స్టాలిన్ బహిరంగంగానే విమర్శించారు. 90 దశకంలో కశ్మీర్ పండిట్లపై జరిగిన ఊచకోత విషయంలోని తప్పొప్పులను దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి ఒక కోణంలోనే చూపించారని' దాని వల్ల ఓ వర్గం మీద తప్పుడు అభిప్రాయాలు వ్యక్తమయ్యాయని ఇప్పటికే ఎన్నో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు అదే అంశంపై మరోసారి తెరపైకి వచ్చింది. అసలు సమైక్యత ప్రశ్నే లేని కశ్మీర్ ఫైల్స్?ను సమగ్రతా చిత్రంగా ఎలా గుర్తిస్తారని విమర్శకులు అంటున్నారు. గతంలో ఈ విభాగంలోనే పురస్కారం అందుకున్న బొంబాయి' రోజా' రుద్రవీణ' సప్తపది' షహీద్ ఉద్ధం సింగ్' బోర్డర్' మిస్టర్ అండ్ మిసెస్ అయ్యర్' పుకార్ ఇతర సినిమాల్లో జాతీయ స్థాయిలో సమైక్య వాదం గురించి బాగా చూపించారని' మానవతా విలువలు' సమైక్య జీవన సిద్ధాంతంతో పాటు మనుషులంతా ఒకటేనన్న సందేశం బాగా చూపించారని గుర్తుచేస్తున్నారు. కానీ ఇవేమీ కశ్మీర్ ఫైల్స్?లో ఎక్కడున్నాయని ప్రశ్నిస్తున్నారు. ఈ చిత్రానికి మొదటి నుంచి కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉందని' అందుకే ఈ సినిమాకు ఇప్పుడు జాతీయ అవార్డుకు ఎంపికైందని విమర్శకులు అంటున్నారు. భవిష్యత్‌లో ఎంపిక విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుని సినిమాలకు అవార్డు ప్రకటించాలని సూచిస్తున్నారు. కాగా' కశ్మీర్ ఫైల్స్‌ను దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి తెరకెక్కించారు. అభిషేక్ అగర్వాల్ నిర్మించారు. ఇప్పటికీ ఆయన సినిమాపై వస్తున్న విమర్శలకు గట్టి సమాధానం కూడా ఇచ్చారు. ఇకపోతే ఇప్పుడీ దర్శకనిర్మాత నుంచే ది వ్యాక్సిన్ వార్ సినిమా వచ్చే నెల సెప్టెంబర్ 28న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రభాస్ 'సలార్'కు పోటీగా రిలీజ్‌కానుంది.

# ఆహాలో విశ్వక్ సేన్ ఫ్యామిలీ ధమాకా.. సాంగ్ చూశారా?




టాలెంటెడ్ యంగ్ హీరోల్లో విశ్వక్ సేన్ కూడా ఒకరు. వరస అవకాశాలు అందుకొని ముందుకు దూసుకుపోతున్నాడు. ఇటీవల దాస్ కా దమ్కీ సినిమాతో మన ముందుకు వచ్చి ఆకట్టుకున్నాడు. అందులో నెగిటివ్ షేడ్ లోనూ నటించి షాకిచ్చాడు. ఓ వైపు వరసగా సినిమా ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. మరోవైపు బుల్లితెరపై కూడా సత్తా చాటడానికి రెడీ అయ్యాడు. విశ్వక్ సేన్ మామూలుగానే చాలా ఎనర్జిటిక్ ఉంటాడు. అందుకే అతనికి ఓ ప్రోగ్రామ్ హోస్ట్ చేసే బాధ్యతను ఆహా అప్పగించింది. ఆ షో పేరే ఫ్యామిలీ ధమాకా. చాలా కాలంగా విశ్వక్ ఓ షో చేస్తున్నాడు అనే ప్రచారం అయితే జరిగింది. విశ్వక్ కూడా ఓచిన్న హింట్ ఇచ్చాడు. అయితే, తాజాగా ఆహా వారు దానికి సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. ఆ ప్రోమో ప్రస్తుతం ఆకట్టుకుంటోంది. ప్రోమోలో ప్రోగ్రామ్ కి సంబంధించిన పాట ఉంది. ఆ పాటకు విశ్వక్ డ్యాన్స్ అదరగొట్టాడు. అంతేకాకుండా, డిఫరెంట్ గెటప్స్ లో కనిపిస్తున్నాడు. ఇక, షోలో తనతో పాటు పాల్గొనే ఫ్యామిలీస్ తో చాలా సులభంగా జెల్ అయినట్లు తెలుస్తోంది. చాలా ఈజ్ తో కనిపిస్తున్నాడు. ఇక, ఆ ప్రోగ్రామ్ కి వచ్చిన వారు కూడా మామూలు సందడి చేయడం లేదు. ఓ వ్యక్తి విశ్వక్ పై అభిమానం చూపించాడు. విశ్వక్ నటించిన అన్ని సినిమాల పేర్లతో ఓ డైలాగు చెప్పగా, అది ప్రోమోకే హైలెట్ గా మారింది. ప్రోమోనే ఇలా ఉంది అంటే, షో ఎలా ఉంటుందో స్పెషల్ గా చెప్పక్కర్లేదు. ఈ షో ఓటీటీ ప్లాట్ ఫాం ఆహాలో స్ట్రీమింగ్ కానుంది. ఎప్పటి నుంచి వస్తుంది అనే అప్ డేట్ అయితే ఇవ్వలేదు. కానీ, సెప్టెంబర్ లో వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మొన్నటి వరకు ఆహాలో బాలయ్య సందడి చేయగా, ఇప్పుడు విశ్వక్ వంతు వచ్చింది. అయితే, హోస్టింగ్ చేయడం అంటే సినిమాల్లో చేసినంత సులభంగా అయితే కాదు. ఎందుకంటే, సినిమాల్లో వాళ్లు ఇచ్చిన డైలాగులు చెబితే సరిపోతుంది. కానీ, హోస్టింగ్ అంటే చాలా స్పాంటేనియస్ గా ఉండాలి. ఇప్పటి వరకు హోస్టింగ్ చాలా మంది మన టాలీవుడ్ స్టార్స్ ట్రై చేశారు. కానీ, అందరూ సక్సెస్ కాలేకపోయారు. మరి విశ్వక్ ఎంత వరకు సక్సెస్ అవుతాడో చూడాలి.

# ఓటిటిలో "బేబి" మాస్ ర్యాంపేజ్.!




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆనంద్ దేవరకొండ హీరోగా వైష్ణవి చైతన్య హీరోయిన్ గా దర్శకుడు సాయి రాజేష్ తెరకెక్కించిన సెన్సేషనల్ హిట్ చిత్రం "బేబి" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం థియేటర్స్ లో భారీ వసూళ్లతో సాలిడ్ రన్ ని కంప్లీట్ చేసుకొని రీసెంట్ గానే ఓటిటి లో కూడా అడుగు పెట్టింది. మరి స్ట్రీమింగ్ యాప్ ఆహా లో రిలీజ్ అయ్యిన ఈ చిత్రం ఇక్కడ కూడా రికార్డు రెస్పాన్స్ ని కొల్లగొడుతుంది. మరి ఈ చిత్రం కేవలం 32 గంటల్లోనే 100 మిలియన్ కి పైగా స్ట్రీమింగ్ మినిట్స్ ని నమోదు చేసింది. దీనితో ఓటిటి లో ఇది ఓ రికార్డు అని ఆహా వారు అంటున్నారు. మొత్తానికి అయితే ఓటిటి లో కూడా బేబి మాస్ హవా మామూలుగా లేదని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతం అందించగా ఎస్ కె ఎన్ నిర్మాణం వహించాడు. విరాజ్, నాగబాబు తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.